కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 18, జులై 2023 16 పేజీలు



## శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి ఎల్ఎండీలోకి నీటిని విడుదల



2లో...




# హుజురాబాద్ నియోజకవర్గంలో మొదలైన ఎన్నికల వేడి

- కౌశిక్ నీవే మా అభ్యర్థివి నీకు మేమున్నాం అని అభయమిచ్చిన కేసీఆర్
- కౌశిక్ రెడ్డి పై ఈటల వ్యూహం
- మొదలైన కోవర్ట్ రాజకీయాలు
- తెరపైకి కోవర్ట్ బినామీల పేర్లు
- ప్రచారం కార్యకర్తల్లో అయోమయ పరిస్థితి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పుడే ఎన్నికల వేడి మొదలైంది. బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మరోసారి రాబోయే ఎన్నికల్లో గెలవాలని, తద్వారా తన రాజకీయ పునాదులను పదిల పరుచుకోవాలని భావిస్తున్నారు. ఇందుకుగాను వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతూ ప్రతిపక్ష పార్టీలను జనంలో లేకుండా చేయాలని భావిస్తున్న అధిష్టానం అండదండలతో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉండే పాడి కౌశిక్ రెడ్డి ఈటలను ఢీకొంటూ ఈటల శిబిరంలో చెమటలు పట్టిస్తున్నారు. సాలె గూడు లాంటి వ్యూహాలతో తన సమీప ప్రత్యర్థిగా మారుతున్న పాడి కౌశిక్ రెడ్డి బదనాం చేయడం ద్వారా ఎన్నికల బరి నుండి తప్పించాలని తద్వారా రాష్ట్రమంతా ఎన్నికల ప్రచారంలో తిరిగి తన చిరకాల వాంఛ తీర్చుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ మేరకు తన సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని రంగరించి పాచికల రూపంలో ప్రత్యర్థి శిబిరంలో అలజడి రగిలించారు.

2 లో..

## ఐలాండ్ల అభివృద్ధిపై బల్దియా ప్రత్యేక నజర్

**4 కోట్లతో 13 జంక్షన్ల అభివృద్ధి**

**నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి గంగుల ఆదేశం**



2వ పేజీలో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణాన్ని ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. సోమవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జంక్షన్ల అభివృద్ధిపై నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి హరిశంకర్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులతో మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**




2 లో..

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సివిల్ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సూచించారు. ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిఎం ఎ.మనోహర్ సివిల్ పనులపై సోమవారం సమీక్షించారు.

## రాబోయే తరాలకు మొక్కల అవశ్యకతను తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** రాబోయే తరాలకు మొక్కల అవశ్యకత గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ప్రాంగణంలో ఎంపీ సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తమ పిల్లలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి తరాలకు మొక్కల అవశ్యకతను తెలపడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రేపటి తరాలకు, ముఖ్యంగా చిన్నపిల్లలకు మొక్కల అవసరం గురించి తెలపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.

2లో...

# హుజురాబాద్ నియోజకవర్గంలో మొదలైన ఎన్నికల వేడి

మొదటి పేజీ తురువాయి..

కౌశిక్ రెడ్డి మేకపోతు గంధీర్యం ప్రదర్శిస్తున్న ప్రస్తుతం అతని పరిస్థితి ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలియని అయోమయ పరిస్థితిలో కనబడుతున్నారు. దీంతో ఇంతకాలం తనకు వెన్నంటి ఉన్నవారు సైతం నమ్మలేని పరిస్థితులో ఉన్నట్లు తెలుస్తుంది. రాజకీయ జిత్తులు చేయడంలో గుంటనక్కతో పోల్చదగ్గ సిఎం కేసీఆర్ కౌశిక్ రెడ్డి విషయంలో పిలిపించుకుని కౌశిక్ నీకు అండగా ఉంటానని అధైర్యపడకూడదని తన అండ నీకే ఉంటుందని ప్రత్యర్థులను ఎదుర్కొనేలా నియోజకవర్గంలో ఉండి పరిస్థితిని చక్కబెట్టుకోవాలని తెలిపినట్లు సమాచారం. కేసీఆర్ వద్దకు వెళ్ళిన హుజురాబాద్ ప్రాంత నాయకులను సైతం మీరంతా కౌశిక్ వెంటే ఉండాలని కోరినట్లు సమాచారం. దీంతో గత కొంతకాలంగా కౌశిక్ రెడ్డిని వెన్నుపోటు పొడవాలని చూసినా నాయకులు పక్కచూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈటల పై పోటీ చేసిన కౌశిక్ రెడ్డి ఎవరి అండదండలు లేకుండానే 60 వేల ఓట్లు సాధించారు. ఈటల ఆ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పుడు టిఆర్ఎస్ అధిష్టానం కౌశిక్ రెడ్డికి లోపాయికారిగా మద్దతు తెలిపి తనను ఓటమి పాలు చేయాలని ప్రయత్నం చేశారని ఈటల పలుమార్లు ఆరోపించారు. ఈటల పై వచ్చిన భూకబ్జాల ఆరోపణలతో టిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో తద్వారా జరిగిన ఉప ఎన్నికల్లో ఈటల బిజెపి అభ్యర్థిగా పోటీ చేయడం టిఆర్ఎస్ అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ పోటీ చేయడంతో టిఆర్ఎస్ తరపున అప్పటికే ఎమ్మెల్సీగా ప్రకటించబడ్డ కౌశిక్ రెడ్డితో పాటు మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తో పాటు రాష్ట్ర నాయకత్వం మొత్తం పోరాడిన ఈటల గెలుపు సాధించాడు. ఇక్కడ ఈటల తన వెంట ఇంత కాలం ఉన్న టిఆర్ఎస్ నాయకత్వం వెంట లేకుండా కేవలం ప్రజలను నమ్ముకునే జనంలోకి వెళ్ళారు. టిఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్ కేవలం నాయకులను నమ్ముకునే జనంలోకి వెళ్ళాడు. నాయకులు టిఆర్ఎస్ అధిష్టానం జనానికి పంచమని ఇచ్చిన డబ్బులు సైతం వారికి పంచకుండా సొంతం చేసుకోవడంతో ఈటల గెలుపు సునాయాసం అయింది. తాజాగా అప్పటి నాయకులు కొంత మంది నాయకులు ఇప్పటికి ఈటలకు కోవర్టుగా మారి కౌశిక్ రెడ్డి శిబిరం సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈటలకు అందిస్తున్నామని సమాచారం. ప్రజలకు సంబంధింఇచన సమాచారం ఇవ్వడంలో జాప్యం చేస్తూ కార్యకర్తలను కౌశిక్ రెడ్డి పట్టించుకోవడం లేదని దుష్ప్రచారం చేస్తూ కౌశిక్ కు ఆయన వెంట ఉండే నాయకులు రెచ్చగొట్టడం మూలంగా ఇటీవల కాలంలో ఒకటి రెండు సంఘటనలు జరిగాయని కౌశిక్ వెంట భజన రాయుల్లు చేరారని దీంతో కార్యకర్తలకు కౌశిక్ రెడ్డికి దూరం పెరుగుతుందనే ప్రచారం జరుగుతుంది. గతంలో కౌశిక్ రెడ్డికి వెన్నంటి ఉండి ఆయన రాజకీయ ప్రస్థానానికి పునాదులు వేసిన వారిని సైతం ఈ భజన రాయుళ్ళు దూరం చేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. వారి టెలిఫోన్ కాల్ లను సైతం లిఫ్ట్ చేయనీకుండా సదరు వ్యక్తులు దూరం చేస్తూ తిరిగి వారే మళ్ళీ ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని కార్యకర్తలు అనుకుంటున్నారు. ఈటల వ్యూహంలో భాగంగానే సదరు వ్యక్తులు కౌశిక్ రెడ్డి వద్ద చేరి దూరం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో కౌశిక్ రెడ్డి అభ్యర్థిత్వం మారుతున్నట్లు పుకార్లు పుట్టించి తెరపైకి బినామీలైన మాజీ మంత్రి పెద్దరెడ్డి, ఏసిపి ప్రశాంత్ రెడ్డి, పింగిళి రమేష్, వొడితల ప్రణవ్ పేర్లు పరిశీలిస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇది కూడా ఈటల పన్నిన వ్యూహంలో భాగమేనని భావిస్తున్నారు. తనకు నియోజకవర్గంలో గట్టి పోటి ఇచ్చే అభ్యర్థి కౌశిక్ రెడ్డి మాత్రమేనని బిజెపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనలేకపోవడంతో నిధులు సైతం తీసుకురాలేకపోయారని దీనికి కారణం కౌశిక్ రెడ్డి అని భావించిన ఈటల కౌశిక్ ను బదనాం చేసి అభ్యర్థులు వారే మార్చుకునేటట్లు చేయాలని భావించిన ఈటల తన వ్యూహం పనిచేయకపోవడంతో మరో వ్యూహం అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు నియోజకవర్గంలో పలుకుబడి సన్నగిల్లి రాబోయే ఎన్నికల్లో గెలవాలంటే కష్టపడాల్సి వస్తుందని భావించిన ఈటల కౌశిక్ రెడ్డిని పోటి నుంచి లేకుండా చేస్తే తనకు గెలుపు సులభం అవుతుందని భావించిన ఈటల బిఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థిని మారుస్తున్నట్లు ఈ మేరకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఏసిపి ప్రశాంత్ రెడ్డి, పింగిళి రమేష్, వొడితల ప్రణవ్ పేర్లను పరిశీలిస్తున్నట్లు ఈటల అనుచరులు రంగంలోకి దిగి ప్రచారం చేసినట్లు సమాచారం. వీళ్ళ పేర్లు మీడియాలో సోషల్ మీడియాలో సైతం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ విషయంలో కౌశిక్ రెడ్డి కొంత అయోమయానికిగురయ్యేటట్లు చేశారు. వ్యూహాలకు జమ్మికుంట కేంద్రంగా మారిందని తెలుసుకున్న కౌశిక్ రెడ్డి గత వారం రోజులుగా జమ్మికుంట కేంద్రంగా తన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తగిన వ్యూహంతో వ్యవహరించి కార్యకర్తలతో మమేకమై పోవాలని కోవర్టులను గుర్తించి అసలైన కార్యకర్తలను దగ్గరకు తీసుకోవాలని తద్వారా పార్టీ క్యాడర్ ను పెంచుకోవాలని కోరుచున్నారు.

## ఐలాండ్‌ల అభివృద్ధిపై బల్దియా

# ప్రత్యేక నజర్

మొదటి పేజీ తురువాయి..



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోతి రాంపూర్ జంక్షన్, పద్మనగర్ జంక్షన్, సిక్ వాడి జంక్షన్‌లను ప్రారంభించినట్లు వెల్లడింఆచరు. ఇప్పటికే అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్ రాం చౌక్‌లతో పాటు ఓల్డ్ పవర్ హౌస్ జంక్షన్, హెచ్‌కెఆర్ జంక్షన్, కేబుల్ బ్రిడ్జిపై సదాశివ పల్లి జంక్షన్, తెలంగాణ చౌరస్తా కూడళ్లను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచమని అన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలోనే కూడళ్ళను ఆధునిక డిజైన్‌తో, గ్రీనరీ, వాటర్, లైటింగ్ సిస్టంతో గొప్పగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. పద్మనగర్ జంక్షన్, కోతిరంపూర్ జంక్షన్, సిక్కువాడి జంక్షన్‌లతోపాటు, శాతవాహన యూనివర్సిటీ జంక్షన్, ఓల్డ్ శిశు మందిర్ జంక్షన్, కెసిఆర్ సర్క్యూట్ హౌస్, కెసిఆర్ రెస్ట్ హౌస్, నాకా చౌరస్తా, రేకుర్తి అంబేద్కర్ జంక్షన్, సర్వోదయ స్కూల్ ఆపోజిట్ జంక్షన్, నెహ్రూ చౌక్‌ల పనులకు మరికొద్ది రోజుల్లో నిర్మాణ పనులను ప్రారంభించి ఆధునికరిస్తామని వెల్లడించారు. తెలంగాణలో ఇంత గొప్ప ఐలాండ్‌లు ఎక్కడలేవని అన్నారు. ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కరీంనగర్ వాసుల జీవన ప్రమాణాలు పెంచడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

# శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి ఎల్ఎండీలోకి నీటిని విడుదల

మొదటి పేజీ తురువాయి..

**- నీటిని విడుదల చేసిన బోయినపల్లి వినోద్‌కుమార్, మంత్రి గంగుల**

**వేములవాడ, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మిడ్ మానేరు జలాశయంలోని జలాలను దిగువకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్‌లు సోమవారం విడుదల చేశారు. ప్రస్తుతం శ్రీరాజరాజేశ్వరస్వామి జలాశయం (మిడ్‌మానేరు జలాశంలో) 15 టిఎంసిల నీరు ఉంది. లోయర్ మానేరు డ్యాంలో ప్రస్తుత 7 టిఎంసిల నీరు ఉంది. జూలై మాసం సగభాగం ముగిసిన వర్షాలు పడక రైతులు పంటలు సాగుకోసం దీనంగా మొగులువైపు ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను అధిగమిస్తూ పంట క్షేత్రాలకు సాగుకు జలాలు అందించేందుకు వీలుగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని మిడ్ మానేరు గేట్లను 4 గేట్లను ఎత్తి లోయర్ మానేరు డ్యాంలోకి 5,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. లోయర్ మానేరు జలాశయం నుండి త్వరలో



ఎల్ఎండి దిగువకు నీటిని విడుదల చేస్తారు. తద్వారా ప్రభుత్వం పది లక్షల ఎకరాల్లో సాగుకు ఆటంకం కలగకుండా చూస్తుంది. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.

## రాబోయే తరాలకు

# మొక్కల అవశ్యకతను తెలియజేయాలి

మొదటి పేజీ తురువాయి..

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి తరాలకు మొక్కల అవశ్యకతను తెలపడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రేపటి తరాలకు, ముఖ్యంగా చిన్నపిల్లలకు మొక్కల అవసరం గురించి తెలపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించుకోనే బాధ్యత కూడా మనమే చేపట్టాలి అన్నారు. అదేవిధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 6 విడతలో ప్లాస్టిక్ బ్యాగులను, ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులను వాడకూడదని, క్లాత్ బ్యాగ్స్ వాడడం వల్ల మన భూమిని, నీటిని కాపాడుకున్న వాళ్ళము అవుతామని అన్నారు. ఇంతటి మంచి అవకాశం కల్పించిన రాజ్యసభ సభ్యులు జోగిపల్లి సంతోష్‌కుమార్‌కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు గారెపల్లి సతీష్, పుటకం రవీంద్రనాథ్ ఠాగూర్, కలెక్టర్ సీసీలు నర్సింహారావు, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తురువాయి..




ఓసిపి 3 విస్తరణలో భాగంగా బేస్ వర్క్‌షాప్‌ను కృషి భవన్ వద్దకు తరలించిన సంగతి విధితమే బేస్ వర్క్‌షాపులో ఉన్న అన్ని సెక్షన్‌లకు షెడ్‌ల నిర్మాణం పనులు ఎంత వరకు వచ్చినవని, వాటి యొక్క సమాచారాన్ని సివిల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనుల విషయాలను, పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. కృషి భవన్ వద్ద యంత్రాల మరమత్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు సజావుగా సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల విభాగం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ నెల 14వ తేదీన ప్రారంభించుకున్న ఆర్ఓ ప్లాంట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చిన సివిల్ విభాగం అధికారులను జిఎం అభినందించారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అఫిషియేటింగ్ ఎస్ఓటూజీఎం బచ్చ రవీందర్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, వికెపి గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, స్టోర్స్ ఇఇ వరప్రసాద్ రవు, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

**నడికూడ, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరసనకు మద్దతుగా నడికూడ మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిరాదరణకు గురవుతున్నారని,అందులో అత్యధికంగా బడుగు బలహీన వర్గాల వారే ఉన్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 50 వేల మందికి పైగా పంచాయతీ సిబ్బంది ఉన్నారని ప్రభుత్వం తెచ్చిన జీవో నంబర్ 51ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.వారికి కనీస వేతనం 20 వేలు చెల్లించాలన్నారు. పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిపి సిబ్బంది నాయకులతో మాట్లాడి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు.లేని యెడల కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి మలహాల్‌రావు,మండల మహిళా అధ్యక్షురాలు బోగం కమల,నడికూడ గ్రామ కమిటి అద్యక్షుడు తాళ్ళ నవీన్,మండల బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు ఈర్ల చిన్ని,అప్పం కుమార్ మరియు నాయకులు వేణు,రాజు,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేటర్ల హల్చల్...ఏళ్ళుగా కార్యాలయంలో పాతుకుపోయిన ధరణి ఆపరేటర్లు

**-ముడుపులు ఇవ్వందే ముందుకు సాగని పనులు....?**

**-అధికారుల పట్టింపు కరువు...?**

రామగిరి-ప్రభాతవార్త



ధరణి పోర్టల్ లోని లోసుగులు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రెవెన్యూ శాఖలో భూప్రక్షాళన, వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ల లో పారద ర్శకత కోసం ప్రభుత్వం ఈ పోర్టల్ ను ప్రవేశ పెట్టింది. ఈ క్రమంలో ఆయా మండల కేంద్రాల్లో తహాశీల్దార్లకు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించింది. దీంతో పాటు ప్రతి కార్యాలయంలో ధరణి పోర్టల్ లో నైపుణ్యం కలిగిన ఒక ఆపరేటర్ ను సైతం నియమించింది. కార్యాలయాల్లో అందుకు భిన్నంగా సాగుతున్నాయి. ధృవీకరణ పత్రాలు, భూముల పనుల మీద వచ్చే రైతులతో సంబంధిత ఆపరేటర్స్ అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ధరణి పోర్టల్ ఏర్పాటు సమయంలో ఆయా మండలాల్లోని వ్యవసాయ భూముల రికార్డుల డేటా ఎంట్రి సమయంలో చాలా వరకు తప్పులు దొర్లాయి. దీంతో చాలా మంది రైతులు, భూములు కలిగిన వారు తహాశీల్దార్, మీసేవా కేంద్రాల చుట్టూ తిరిగి తిరిగి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకోని కొన్ని మండల కేంద్రాల్లో పనిచేస్తున్న ధరణి పోర్టల్ ఆపరేటర్లు ఆడిందే ఆటగా..పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ధరణి పోర్టల్ లో లోపాలు సరిచేయమని తమ వద్దకు వచ్చే రైతుల నుంచి అందినకాడికి దోచుకుంటున్న ఘటనలు చాలా ఉన్నాయి. ధరణి పోర్టల్ ఏర్పాటు సమయంలో దొర్లిన తప్పిదాలు కొందరు ఆపరేటర్లకు కనకవర్షం కురిపిస్తోంది.

### మీసేవా కేంద్రంగా తహాశీల్దార్ కార్యాలయం...

ధరణి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు ఏదైనా మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అలా దరఖాస్తు చేసుకున్న రైతులకు సహకరించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ధరణి పోర్టల్ లో ఉన్న ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మాడ్యూల్ టీఎం 15నుంచి మొదలు పెడితే టీఎం 31వరకు ఉన్న సమస్యలు ధరణి పోర్టల్ లో మేమే అప్లై చేస్తామని చెప్తున్నారు. లోపాలు ఎలా సరిచేయాలో తమకే తెలుసని, మీరు ఇతరుల వద్ద అప్లై చేస్తే మీ సమస్య పరిష్కారం కాదని కొందరు ఆపరేటర్లు వారి సొంత లాగిన్ ద్వారా నేరుగా అప్లై చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారని తెలుస్తుంది. ఇలా అప్లై చేస్తూ మీసేవా కేంద్రాల్లో చేయాల్సిన పనులను సొంతంగా నిర్వహిస్తూ తహాశీల్దార్ కార్యాలయాలను మీసేవా కేంద్రాలుగా మార్చారని పలువురు ఆరోపిస్తున్నారు.

### ప్రతీ పనికో రేటు...

ధరణి పోర్టల్ లో ఎటువంటి సమస్య అయినా తమను కలిస్తే ఇట్టే జరుగుతుందని చెబుతున్నట్లు పలువూరు వాపోతున్నారు. తహాశీల్దార్ కంటే ముందు తమనే కలవాలని హుకూం జారీ చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. కాగా కార్యాలయంలో ప్రతి పనికో రేటు పెట్టి రైతుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేయడం ధరణి ఆపరేటర్లకు అలవాటైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు ఈ విషయంలో దృష్టి సారించి అక్రమ వసూళ్ళను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ ద్వారా 80 యూనిట్లు రక్తం సేకరణ

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రంలో సోమవారం జరిగిన రక్తదాన శిబిరంలో 80 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యురాలు, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై శిబిరం ప్రారంభించారు. అదేవిధంగా సీపీఆర్ అవగాహన సదస్సు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తదానం మహా గొప్పదని, ఆ రక్తంతో మనకు తెలియకుండానే ఇతరులకు ప్రాణదానం చేసినవారం అవుతామని, రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను కొనియాడారు. గుండె ఆరెస్టు గురించి సిపిఆర్ శిక్షణ అందరికీ అవసరమని, శిక్షణ ఇచ్చిన మోత్కూరు డాక్టర్‌ను కొనియాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్లడ్ బ్యాంక్ టీం రక్త సేకరణ చేస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు. మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పూర్ణచందర్ రాజు స్వాగతం పలికారు. ఏసిపి చౌటుప్పల్, ఎంపీడీఓ ఆత్మకూరు, ఎస్ఐ ఆత్మకూరు, సర్పంచ్ నగేష్, ఎంపీటీసీ కవిత, రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ ఎస్ఎన్ చారు, బిక్షపతి, శంకర్‌రెడ్డి, నాతి బిక్షపతి, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు శంతన్‌రాజు, కార్యదర్శి మురళీ కృష్ణ, నరేష్, క్యాంపు చైర్మన్ అజీం, కార్యదర్శి శ్రీనివాస్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక

*మోతె, జూలై 17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో సోమవారం పాల సంఘం ఎన్నికల్లో పాల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పది మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా విశ్రాంత ఉద్యోగి మెట్టు నారాయణరెడ్డి పర్యవేక్షణలో డైరెక్టర్లు చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన బొడ్డు నరసయ్య మాట్లాడుతూ డైరెక్టర్లు, చైర్మన్‌ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో పాలకేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్క రామచంద్రారెడ్డి, ఎన్. పద్మ, సైదా. వెంకటేశ్వరరెడ్డి, రంగయ్య, మైసయ్య, వెంకన్న, ప్రద్యుమ్నరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో మూడు ఇళ్లలో చోరి

**-ఒక ఇంటీలో 9 తులాల బంగారం, తులాల వెండి అపహరణ**

**-క్లూస్‌టీంతో సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ మొగిలి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట మండల కేంద్రంలో తాళం వేసిన మూడు ఇళ్లలో చోరి జరిగింది. మండల కేంద్రానికి చెందిన పిట్ల శ్రీమతి, జోగయ్యగారి శ్రీనివాస్, జోగయ్యగారి మహేష్ ఇంట్లో ఆదివారం రాత్రి దోంగతనం జరిగింది. ఇళ్లకు తాళాలు వేసి పర గ్రామాలకు వెళ్లగా, ఇంటీకి వేసిన తాళాలు పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఇళ్లలోకి చొరబడ్డారు. పిట్ల శ్రీమతి, జోగయ్యగారి మహేష్ ఇళ్లలో ఏమిపోకపోగా, జోగయ్యగారి శ్రీనివాస్ ఇంట్లో బీరువాలోని 9 తులాల బంగారం, 27 తులాల వెండి ఎత్తుకెళ్లారు. ఆధివారం జోగయ్యగారి శ్రీనివాస్, మహేష్‌లు ఇంటికి తాళం వేసి దుబ్బాకకు వెళ్లి తెల్లవారి సాయంత్రం వచ్చే వరకు ఇంటీకి వేసిన తాళం పగులగొట్టి ఉండి ఇంట్లోని బంగారం, వెండి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎల్లారెడ్డిపేట సీఐ మొగిలి, స్థానివ ఎస్సై మహేష్‌లు క్లూస్‌టీంలను రప్పించి ఇళ్లను తనిఖీచేశారు. ఇంటీ పరిసరాల్లోని సీసీ కెమరాలను పరిశీలించి అనుమానితులుగా భావిస్తున్న వారిని విచారిస్తున్నారు.

## ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

*పెన్‌పహాడ్, జూలై 17 ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మైలారాపు వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 10వ తేదీ లోగా అభ్యాసకులు ప్రవేశాలు పొందాలన్నారు. పూర్తి వివరాలకు పాఠశాల కార్యాలయంలో, 85559 36427 నెంబర్‌ను స ంప్రదించాలన్నారు.

# నేరాలు-దారుణాలు



## గుండెపోటుతో దిశ రిపోర్టర్ కిరణ్ మృతి

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో దిశ దినపత్రిక ఆర్సీ ఇంచార్జీగా పనిచేస్తున్న గుండేటి కిరణ్ (39)అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. కిరణ్ ఉదయం ఓ ప్రెస్‌మీట్‌కు వెళ్లి రాగా ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులకు తెలుపగా, హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కిరణ్ పార్థివ దేహానికి కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గంగుల రాంగోపాల్, జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, దొమ్మటి అంజుగౌడ్‌లతో పాటూ పెద్ద సంఖ్యలో పాత్రికేయులు ఘన నివాళులర్పించారు. గత 20సంవత్సరాల నుండి పాత్రికేయ వృత్తిలో ఎన్నో సేవలందిస్తు ముందుకు సాగుతున్నాడని, కిరణ్ మృతి పత్రిక రంగానికి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. కిరణ్ మృతి పొందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతునికి భార్యతో పాటూ ఒక కుమారుడున్నారు.

## నేరెళ్లలో వ్యక్తి దారుణ హత్య

**భార్య, అత్తలే హంతకులు**

ధర్మపురి, ప్రభాతవార్త :



కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకున్న భర్త తరచు భార్యను వేధిస్తుండడంతో, వేధింపులు భరించలేక భార్య తన తల్లితో కలిసి భర్తను హత్య చేసిన సంఘటన మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరెళ్ల గ్రామానికి చెందిన దాసండ్ల మాణిక్యం(40) కొన్ని సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన జమునతో వివాహం కాగా ఇద్దరు కూతుళ్లు జన్మించారు. మాణిక్యం కొంతకాలం నుండి భార్యపై అనుమానం పెంచుకొని తరుచుగా వేధింపులకు గురి చేస్తుండడంతో వేధింపులు భరించలేక భార్య జమున, తన తల్లి నమలికొండ శాంతవ్వతో కలిసి మాణిక్యంపై కర్రలతో దాడి చేయడంతో అక్కడిక్కడే మరణించాడు. మృతుడి తండ్రి దాసండ్ల భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు సిఐ రమణమూర్తి తెలిపారు.

## విహారయాత్రలో విషాదం... ఈతకు వెళ్ళి బాలుడి మృతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

విహారయాత్రకు వెళ్ళి విషాదం జరిగిన సంఘన మెట్‌పల్లి పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాళ్ళోకి వెళితే...పట్టణానికి చెందిన రిహాన్(17) స్నేహితులతో కలిసి నిర్మల్ జిల్లాలోని సదర్మాట్ ఆనకట్ట వద్ద విహారయాత్రకు వెళ్ళగా...ఈ క్రమంలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళిన రిహాన్ సదరమట్‌లో గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సదర్మాట్ ఆనకట్ట వద్ద సహాయక చర్యలు చేపట్టి రిహాన్ మృతదేహాన్ని వెలికితీశారు. సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## డెంగ్యూతో మహిళ మృతి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల రజిత (36) అనే వివాహిత డెంగ్యూతో సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల క్రితం రజితకు జ్వరం రావడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి చికిత్స వెళ్లి, వైద్య పరీక్షలు చేయించుకోగా డెంగ్యూగా నిర్ధారణ అయినట్లు తెలిపారు. అయితే గత ఎనిమిది నెలల క్రితం రజితకు గుండె ఆపరేషన్ జరిగింది. ఇదే క్రమంలో డెంగ్యూ వ్యాధి సోకడంతో ప్లేట్లేట్లు తగ్గి పరిస్థితి విషమంగా మారింది. కాగా వైద్యులు వెంటిలేటర్‌పై రెండు రోజులు చికిత్స అందించినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో సోమవారం తెల్లవారు జామున మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రజితకు కుమారుడు, కుమార్తె, భర్త ఉన్నారు. రజిత మరణంతో ఖమ్మంపల్లిలో విషాదం నెలకొంది.

# రైతులతో రాజకీయం చేయడం మానాలి

**జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులతో రాజకీయం చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల అమెరికా పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్‌లో కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణలోని రైతాంగానికి అందించే ఉచిత విద్యుత్‌పై చర్చిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పేరుతో 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పి మిగితా విద్యుత్తును పక్కదారి మళ్లించి వేలాది కోట్ల రూపాయల దుర్వినియోగానికి, అవినీతి కుంభకోణానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతులకు సరిపడా విద్యుత్ ఇవ్వాలని తెలంగాణ ప్రాంతంలో సన్న చిన్నకార రైతులే ఎక్కువ మంది ఉన్నారని, 90శాతం రైతులు మూడు నుండి నాలుగు ఎకరాలు భూమి ఉన్నారని, ఇట్టి భూమికి 8గంటల విద్యుత్ సరిపోతుందని, మిగితా 16గంటల విద్యుత్‌లో కుంభకోణం జరుగుతుందని రేవంత్‌రెడ్డి చెప్పారని, కానీ రేవంత్ రెడ్డి వ్యాక్యాలను వక్రీకరిసూ తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇవ్వద్దంటుందని తాము మాత్రం 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఏఏ.నయీం, నాయకులు భాజన్న, నర్సయ్య, వెంకట్, సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి, రిజ్వాన్, అంజిరెడ్డి, అమరేందర్, హఫీజ్, శ్రీనివాస్, భాస్కర్, విజయ్, నజీమొద్దీన్, జబ్బార్, బారి, అజయ్, నవీన్, సురేష్, ఇర్షాద్ అలీ, ఇద్దయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన నిధుల చెక్కుల అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో డీఎంఎఫ్‌టీ నిధులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో నవయుగ యూత్, పద్మశాలీ సంఘాలకు మంజూరైన చెక్కులను సర్పంచ్ నూతిపెల్లి గంగరాజుముత్తయ్య, ఉప సర్పంచ్ మారు శ్రీనివాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు మంజూరీ చేయించిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, తొందరగా తీర్మాణాలు, అగ్రిమెంట్స్ చేయించి బిల్లులు తెప్పించినందుకు సర్పంచ్, ఎంపీటీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి డివిజన్‌కు మూడు రోజులపాటు గోదావరి జలాల సరఫరా నిలిపివేత

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చే హైదరాబాద్ మెట్రో బోర్డు నీటి సరఫరాలో ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు అంతరాయం ఏర్పడుతుందని, దీని వలన గోదావరి నుండి వచ్చే నీటి సరఫరా చేయలేమని, కార్య నిర్వాహక ఇంజనీర్ డి.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు వచ్చే మెట్రో బోర్డు 3వేల మిల్లిమీటర్ల వ్యాసార్థ కలిగిన పైపులైను పెద్దపల్లి జిల్లాలో అప్పన్నపేట చెరువు దగ్గర మరేమ్మత్తుల కారణంగా హెచ్ఎం డబ్ల్యూఎస్ వారిచే గోదావరి త్రాగునీటిని ఈనెల 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు నిలిపివేయడం జరుగుతుందని, దీని కారణంగా జిల్లాలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, ఆలేరు, బీబీనగర్, వలిగొండ, భువనగిరి, ఆత్మకూరు, మోటకొండూరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, రామన్నపేట(8) మండలాల పరిధిలోని ఆవాసాలకు గోదావరి నుండి వచ్చే మంచి నీటి సరఫరా చేయలేక పోతున్నమని తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు సన్మానం

భువనగిరి ప్రభాతవార్త:



రోటరీ క్లబ్ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో అడ్వకేట్‌లు పైళ్ల లింగారెడ్డి, నరసింహా యాదవ్, గోదా వెంకటేశం, పడమటి జగన్‌మోహన్‌రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటర్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పలుగుల ఆగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ చెన్నై లక్ష్మణ్, మాజీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, మాజీ కార్యదర్శి కరిపే నర్సింగ్‌రావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## తీగ లాగితే కదులుతున్న డొంక

**-తుకాల వ్యత్యాసంపై దృష్టిసారించిన జిల్లా కలెక్టర్**

**-ఉక్కిరిబిక్కిరి అవుతున్న మిల్లర్లు**

**-తవ్వినకొద్దీ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం**

**-షోకాజ్ నోటీసులు అందుకున్న కేంద్రాల నిర్వహకులు**

గుండాల, ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోళ్ళ వ్యవహారంలో చోటు చేసుకున్న తూకాల వ్యత్యాసంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి కూపీ లాగుతున్నారు. ఆరుగాలం చమటోడిన పండించిన వరి ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు అడ్డగోలుగా అందినకాడికి దోచుకున్నారన్న ఆరోపణలు వచ్చి తరుణంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తూకాల్లో చోటు చేసుకున్న వ్యత్యాసం పరిణామాలపై కొనుగోలు నిర్వహకులకు ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో తుకాల వ్యత్యాసంలో సుమారు రూ.50కోట్లు విలువ చేసే ధాన్యం డబ్బులు రైతులు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొన్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 228 పీఏసీఎస్, 83 ఐకేపీ, 10 ఎఫ్ పీవో కేంద్రాలుగా ప్రారంభించారు. వీటి ద్వారా జిల్లాలో సుమారు 43,924 మంది రైతుల నుండి 3.90లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అందుకు గాను ప్రభుత్వం నుండి సుమారు రూ.790 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలుస్తుంది. ఇందులో ఏ గ్రేడ్ కింద 1.30లక్షల టన్నుల ధాన్యం, బీ గ్రేడ్ కింద 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు తయారు చేసిన గణంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో 228 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా వ్యత్యాసం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలో భారీ వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తుంది. తాలు, తరుగుల పేరుతో బస్తాకు రెండు కిలోల చొప్పున క్వింటాలుగా 5 కిలోల చొప్పున జబర్ధన్‌గా ముక్కుపిండి రైతుల ధాన్యాన్ని కటింగ్స్ చేయడంతో అందుకు గాను గల కారణాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. తరుగు, తాటు గింజల పేరుతో క్వింటాలకు 5 కేజీల చొప్పున ధాన్యాన్ని దోచుకున్న సంఘటనలు ఉన్నాయి. జిల్లాలో జైనపల్లి కొనుగోలు కేంద్రంలో సుమారు 13,893 క్వింటాలు ధాన్యం కొనుగోలు చేస్తే అందులో సుమారు 4,547 క్వింటాలు, అలినగర్ కొనుగోలు కేంద్రాలో 14,143 క్వింటాల ధాన్యం కొనుగోలు చేస్తే అందులో 4,469 క్వింటాలు, గుండాల మండలం మసానిపల్లి కొనుగోలు కేంద్రంలో 6,351 క్వింటాలు ధాన్యం తూకం వేస్తే అందులో 2,555 క్వింటాళ్ళు ధాన్యం తాలు, తరుగు పేరిట కటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 968 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో నల్గొండ జిల్లాలో 346, సూర్యాపేట జిల్లాలో 296, యాదాద్రి భువనగిరి జిల్లాలో 326 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండాల మండలంలోని 10 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా 1,95,080బ్యాగులు తూకం తరుగు పేరిట కటింగ్ చేసినట్లు సమాచారం. అలాగే ఐకేపీ ద్వారా 1,20,475 బ్యాగులను కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది.




## న్యాయవాదులకు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



న్యాయవాద వృత్తిలో పాటూ సామాజిక సేవారంగంలో అలయన్స్ క్లబ్‌లో సేవలందిస్తున్న న్యాయవాదులు కటుకం రాజేంద్రప్రసాద్, ఐత సంధ్య, గోనె రాజేష్‌ఖన్నాలను ప్రపంచ న్యాయదినోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ జిల్లా ఉప గవర్నర్లు కటుకం సురేందర్, కైలాస నాగేశ్వర్‌రావులు మాట్లాడుతూ ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయవాదులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. గత 10సంవత్సరాల నుండి సామాజిక సేవలో పాల్గొనడం, వృత్తి రీత్యా న్యాయవాదులైనప్పటికీ ప్రవృత్తి సామాజిక సేవగా ముందకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

## సూర్య ఆస్పత్రిలో చైల్డ్ కేర్ యూనిట్ ప్రారంభించిన ఎంపీ అరవింద్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో నూతనంగా ప్రారంభించిన సూర్య ఆస్పత్రిలో చైల్డ్ కేర్ యూనిట్‌ను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడుతూ ఆస్పత్రి వచ్చే పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, జిల్లా కిషాన్ మోర్చా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్‌రెడ్డి, జెఎన్.సునీతవెంకట్, పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, మండలాధ్యక్షుడు పంచరి విజయ్, బీజేపీ, బీజేవైయం రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులతో చర్చలు జరపాలి

పెన్‌పహాడ్, జూలై 17 ప్రభాతవార్త



తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని గత 12 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సబబు కాదని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పేరొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు కెవిపిఎస్ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం కరోనా సమయంలో కృషి చేసిన గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదన్నారు. రాష్ట ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికుల సమ్మెలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొని మద్దతు తెలుపుతున్నా ప్రభుత్వం కనీస ఆలోచన చేయకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే గ్రామపంచాయితీ జేఏసీతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు శ్రీనివాస్, కృష్ణ, నాగరాజు, నాగయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఫోటో-వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం ఫోటో గ్రాఫర్ల నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకున్నారు.ఫోటో-వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులుగా పిసరి నాగరాజు,గౌరవ అధ్యక్షులుగా సిరిమల మల్లేషం,ఉపాధ్యాక్షులుగా ప్రదీప్,రామగిరి నరేష్,ప్రధాన కార్యదర్శిగా ఒట్టూరి మహేష్,కార్యదర్శిగా గరిగంటి మల్లేషం,కోశాధికారిగా గణేష్,శంకర్‌లను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అధ్యాపకుల నాయకునికి ఆత్మీయ సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియామకమైన అత్తినేని శ్రీనివాస్‌ను వివిధ యూనియన్ల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు,ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్,పిల్లల వైద్యులు మోర సుమన్,తపస్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఒడ్నాల రాజశేఖర్,పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు బైరం హరికిరణ్,ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్,ప్రముఖ వ్యాపారవేత్త తంగెళ్ల రమేష్,నాయకులు కన్నవేణి మల్లారెడ్డి,బాలుసాని గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసన సెగ

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



మూడు ఎకరాలకు మూడు గంటల కరెంటు సరిపోతుందంటూ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ గొల్లపల్లి మండల చందోళి గ్రామంలోని రైతువేదికలో గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవీంధర్ ఆధ్వర్యంలో రైతులతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు గంటల కరెంటు చాలన్నా కాంగ్రెస్ పార్టీ కావాలో మూడు పంటలు పండాలంటున్నా సిఎం కెసిఆర్ కావాలో రైతులు ఆలోచించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపల్లి హనుమండ్లు,చందోళి ప్యాక్స్ చైర్మన్ గండ్ర వెంకట మాధవరావు,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మార్కెట్ వైస్ చైర్మన్ లింగారెడ్డి,చందోళి గ్రామ సర్పంచ్ రవీంధర్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లం రమేష్,పట్టణ అధ్యక్షుడు పడాల జలేంధర్,యూత్ అధ్యక్షుడు చెవుల రవీంధర్,జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు ఓరుగంటి అశోక్‌రావు,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,ఎక్స్ సర్పంచ్ దాసరి శంకరయ్య,మండల యూత్ కన్వీనర్ రామచంద్రరెడ్డి,మండల్ యూత్ ఉపాధ్యాక్షులు మాటేటి తిరుపతి,కడబండ సుధాకర్,మాజీ ఎంపిటిసి రమ,గంగరాజం,కల్లూరి నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సోమవారం గురుకులాల ఉపాధ్యాయులు టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నిరసన ప్రదర్శన చేపట్టారు.అన్ని సొసైటీలో ఏకరూప పరిపాలన అమలు చేయాలని,ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 2018 అనుకూలంగా గ్రీవెన్స్ అన్నిటితో పాటు కోర్టు వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్ని గురుకులాల్లో బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంట్రాక్టు గెస్టు పార్ట్ టైం ఔట్సోర్సింగ్ ఉపాద్యాయులు బేసిక్‌పేతో పాటు 12 నెలల వేతనం ఇవ్వాలని కోరారు.సిఆర్పీల సర్వీసును చేయాలని డిమాండ్ చేశారు.గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని గాను వచ్చేనెల ఐదో తారీఖున రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి అధిక మొత్తంలో గురుకుల ఉపాద్యాయుల తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గడ్డల శ్రీధర్,బల్లసత్యనారాయణ,అనిల్,మహాత్మజ్యోతి బాపూలే,జిల్లా కో కన్వీనర్ టీ మారుతి పద్మావతి,కృప సాగర్,సుమలత, రోజ,రమ్య, స్రవంతి,హరిత,రాము,శ్రీధర్,రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయం

### చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం భవన్‌లో సోమవారం జరిగిన ఎల్డిఎంఆర్ కార్యక్రమం ముఖ్య కార్యకర్తల సమావేశంలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రిజర్వ్డ్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలలో వస్తున్నా ఆదరణ చూసి ఓర్వలేక అధికారపార్టీ నాయకులు పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎంఆర్‌సి కార్యక్రమ ఇంచార్జీ సంగీతం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,కెడిసిసిబి మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్లు కడారి మల్లేషం,వార్డు సభ్యులు ప్రసాద్, జితేంధర్‌రెడ్డి,నాయకులు పాశం కిషన్‌రెడ్డి,జంగ మల్లేషం,కంచర్ల రవి,పిడుగు లక్ష్మారెడ్డి,బండి లక్ష్మిరాజం,ముమ్మాడి స్వామి,నర్సయ్య,సంగ యాది,కోగురి లచ్చయ్య,వడ్లకొండ హన్మండ్లు, గంగయ్య, రాజమల్లు,కిషన్,రాములు,దాసరి లక్ష్మణ్,పులి రవీంధర్,యూత్ కాంగ్రెస్ నాయకులు నాగార్జున, రంజిత్,సాయి, గణేష్,మహేష్,ఆదిత్య,వంశీ,విజయ్,కళ్యాణ్,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**జగిత్యాల,ప్రభాతవార్త :**



పెన్షనర్స్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలో టిఎన్జీవో సంఘ సమావేశ మందిరంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 20న జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేసి రాష్ట్ర అసోసియేషన్‌కు, ప్రభుత్వంకు ఫ్యాక్స్ ద్వారా పంపారు.ఆ తీర్మానాలను సభ్యులకు వివరించారు.ప్రతినెల మొదటి తేదీననే అన్ని జిల్లాల పెన్షన్లు చెల్లించాలని,అన్ని కార్పొరేట్,ప్రైవేటు హాస్పిటల్స్‌లలో నగదు రహిత చికిత్స (ఈహెచ్ఎస్) వైద్యం అమలు చేయా.గరిష్ట పరిమితి ఎత్తివేయాలని,1 జూలై 2023 నుండి వర్తించనున్నట్లు కొత్త పిఆర్సీ నియమించి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షులు పిసి హన్మంత్‌రెడ్డి, రఘుపతి, ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్,ఎండి యాకూబ్, మహిళా కార్యదర్శి బి.కరుణ,సంయుక్త కార్యదర్శులు,సత్యనారాయణ,విట్టల్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్‌రావు,విద్యాసాగర్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్,మెట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్, నాయకులు ఉప్పుగళ్ల మురళీధర్, వేణుగోపాలరావు,మనోహర్‌రావు,ప్రసాద్,వివిధ యూనిట్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ రోజుకు చేరిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ సిఐటి యు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతన్న సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. సూర్యుడు ఉదయించిన నుండి అస్తమించే వరకు గ్రామ పరిశుభ్రత కోసం పాటుపడుతున్న పంచాయతీ కార్మికులను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రవీందర్, కార్మికులు సారయ్య, రమేష్, తిరుపతి, నాగరాజు, మొగిళి, రవి, సతీష్, స్వామి, సారయ్య, అశోక్, ఉమా రాజు, 80 మంది కార్మికులు దీక్షలో పాల్గొన్నారు.

## విరమించిన రిలే నిరహార దీక్ష

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడేం కాలనీవాసుటు ఆరు రోజులుగా చేస్తున్న రిలే నిరహార దీక్ష సోమవారం విరమించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కదలివచ్చి మంజూరయిన పనులు చేపడుతామని హామి ఇవ్వడంతో కాలనీవాసులు దీక్షను విరమించారు. వైస్ ఎంపీపీ దోసల లత, వార్డు సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, దోసల వికాస్‌బాబు నాయకులు దోసల శంకర్, బరిగెల బాలకృష్ణ, అభిలాష్‌లు హామి ఇవ్వడంలో దీక్షను విరమింపచేశారు.



మెటుపల్లి వార్త

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

**- మండల అధ్యక్షులు పారునంది జలపతి**

తిమ్మాపూర్,ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో ఈనెల 19 బుధవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగా నిర్మాత,డా.బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యాక్రమానికి పెద్ద ఎత్తున అంబేద్కర్ వాదులు హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి పిలుపు నిచ్చారు.ఈ కార్యాక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం అశోక్,కవ్వంపల్లి అంజి,రాజయ్య, గాండ్ల శ్రీనివాస్,తూర్పాటీ అజయ్ గాజా సాగర్,కిన్నెర అంజి,కామేర శ్రీనివాస్,అలువాల సంపత్,ఉప్పులేటి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## వికలాంగులకు బస్‌పాస్‌లు అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి డిపో మేనేజర్ వేదవతి ఆదేశానుసారం మండలంలోని గొర్రెపల్లి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో సర్పంచ్ సోమవారం వికలాంగుల శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హులైన వికలాంగులకు గ్రామ సర్పంచ్ ద్వారా బస్‌పాస్‌లు అందజేశారు. ఈ పాస్‌లకు అయ్యే డబ్బులను సర్పంచ్ తన కుమారుడైన రాజవిష్ణు జ్ఞాపకార్థం అందజేశారు. కాగా ఈ రాయితీ బస్‌పాస్‌లకు నేటి నుండి ఒక సంవత్సరం వరకు బస్ టికెట్ చార్జ్ పైన 50శాతం రాయితీ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్టీసి పిహెచ్‌సి శిబిరం ఇంచార్జి సురేష్, నాగేష్, వికలాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమావతి పూజలు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

సోమవారం అమావాస్యను పురస్కరించుకుని పట్టణంలోని ఖాధీ శ్రీ అంజనేయ స్వామి ఆలయంలో సోమావతి అమావాస్య పూజలు పురోహితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా ఆలయంల శ్రీలక్ష్మి నారాయణకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావి చెట్టుకు 108 ప్రదక్షిణలు చేఇ దారం చుట్టి అమ్మవారికి ఒడి బియ్యంతో పాటు వివిధ రకాల నేవైద్యాలు సమర్పించారు.

## భిక్షాటన చేసిన జిపి కార్మికులు

**గుండాల ప్రభాతవార్త:**



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్లు సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. 12వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో యామగాని గోపాల్, బూడిద రాములు, ఇటుకల పరుశురాములు, మల్లయ్య, రామకృష్ణ, రేణుక చంద్రమ్మ, శ్రీను, మల్లయ్య యాదయ్య, గిరిబాబు, భాను ఇందిరా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వాఖ్యలపై మంత్రి కెటిఆర్ భేషరత్‌గా క్షమాపణలు చెప్పాలి

**-కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

కాం గ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి పబ్బులు, క్లబ్బులు తప్ప వద్దు, ఎడ్లు తెలియవని మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేయడం పట్ల కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పబ్బులు, క్లబ్బులు తిరిగిన చరిత్ర కెటిఆర్ నీదేనని, నీ చరిత్రపై వైట్ ఛాలెంజ్ చేస్తే కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నావని ఇప్పటికైనా నీకు చిత్తశుద్ధి ఉంటే వైట్ చాలెంజ్‌కు రావాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌కు లేదన్నారు.సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలున్న వాటిని సున్నితంగా తిరస్కరించారాని, రాహుల్ గాంధీ 2004లో మొట్టమొదటిసారిగా ఎన్నికైన తర్వాత కౌన్సిల్ ఆఫ్ మినిస్ట్రిలో జాయిన్ అయి మంత్రి పదవి చేపట్టాలని అప్పటి ప్రదాన మంత్రి మన్మోహన్ సింగ్ కోరగా రాహుల్ గాంధీ తిరస్కంచారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న మీరు మూడు మూడు శాఖలు అనుభవిస్తున్నారాని దీని బట్టి పదవులపై ఎవరికి అత్యాశ ఉందో అర్థమవుతుందన్నారు.ఇటీవల మంత్రి కెటిఆర్ ఢిల్లీలో అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్లతో ఎప్పుడైతే భేటీ అయ్యారో ఆరోజే వారి మధ్య చీకటి ఒప్పందం కుదిరిందన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రోల్ల హనుమండ్లు యాదవ్, యామ రాజయ్య, ఆందె గంగాధర్, సురభి ఆశోక్, ద్యావతి గంగారాం, కట్కం గంగారెడ్డి, అల్లూరి లింగారెడ్డి, అంబటి హనుమండ్లు, సంగు గంగాధర్, తాండ నర్సయ్య, ఎండి రజాక్, బర్ల అర్జున్, నల్ల మహేష్, ప్రవీణ్, పెంట ప్రణయ్, కంతి హరికుమార్, కలీం, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాలు వెంటనే చెల్లించాలి

**-ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**




తెలంగాణ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో వంట చేసే కార్మికులకు పెంచిన గౌరవ వేతనంను, పెండింగ్ మెస్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మెట్‌ఫల్లి డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి ర్యాలీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కార్యాలం వరకు ర్యాలీగా వెళ్ళి ఆందోళన చేపట్టి ఎమ్మెల్యే కార్యాలయంలో పిఎలకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ ఈనెల 15న హైదరాబాద్‌లోని తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థలో నిర్వహించనున్న ఉన్నత స్థాయి సమావేశంలో జిల్లా విద్యాఅధికారులతో సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి ఈనెల జూలై నుండి పెరిగిన గౌరవ వేతనం ఇస్తామనడం సమంజసం కాదని తెలిపారు. ఈ సమస్యలపై నిరవధికంగా సమ్మె కొనసాగిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్యదర్శి ఎండి ఉస్మాన్, అధ్యక్షుడు చిన్నవేణి దశరథం, అందె వంశీకృష్ణ, భూమయ్య కూన సరస్వతి, పర్వతాల సులోచన, పుర్రె పద్మ, వెల్లుల్ల అంజక్క, కొంక భాగ్యలక్ష్మి, పద్మ, పరమేశ్వరి గంగు పాల్గొన్నారు.

## ప్రాచీన సంపదకు నిలయం ఫణిగిరి భౌద్ధక్షేత్రం

**నాగారం 17 ప్రభాతవార్త**



ప్రాచీన సంపదకు నిలయం ఫణిగిరి భౌద్ధక్షేత్రమని పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని నాగిరెడ్డి అన్నారు. పురావస్తు పరిశోధన బృందంతో కలిసి సోమవారం మండల పరిధిలోని ఫణిగిరి భౌద్ధక్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. పురావస్తు పరిశోధనల్లో భాగంగా ఫణిగిరి భౌద్ధక్షేత్రాన్ని సందర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. ఫణిగిరి భౌద్ధక్షేత్రం తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు. ఫణిగిరిలో ఉన్న భౌద్ధ శిల్పాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అలాగే గుట్టపై ఉన్న స్థూప చైత్యాలను, శిల్పాలను, మహా స్థూపాలు, విహార గదులు, శిలా స్థావరాలు,బుద్ధుని జాతక కథలు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని తాత్కాలిక మ్యూజియంలో భద్రపరిచిన స్థూపాలను, శిల్పాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సిబ్బంది వీరయ్య, యాకయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమావతి పూజలు

**సూర్యాపేట కల్చరల్, జూలై 17 ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలోని సాయినగర్ సాయిబాబా దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భ ంగా స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం విశేషంగా అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమావతి అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే త్రిమూర్తులు గల రావిచెట్లు, వేపచెట్టు, మేడిచెట్టు ఈ మూడు వృక్షాలకు ప్రత్యేకంగా పూజ చేయించుకోవడం వల్ల కుజదోషం, గ్రహదోషాలు, ఈతిభాదలు, ఆర్థిక సమస్యలు, సంతానం లేని వారు పూజలు చేయడం జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ వృక్షాల దగ్గర ప్రతి అమావాస్యకు 21 ప్రదక్షిణలు చేస్తే చాలా విశేష ఫలితం కలుగుతుందని నమ్మకం. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సవరాల సత్యనారాయణ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు వలివేటి విశ్వేశ్వరశర్మ, మామిళ్లపల్లి గంగాధర్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**భువనగిరి ప్రభాతవార్త:**

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి నూతన ప్రెసిడెంట్‌గా అరుణ, సెక్రటరీగా డాక్టర్ చావా అసలేష ట్రెజరర్ వెంకమ్మతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం పట్టణంలోని ఆర్కే హాస్పిటల్ నందు ఘనంగా నిర్వహించాఉరు. ఈ కార్యక్రమం నందు ఇన్నర్ వీల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ చాటర్ మెంబర్ డాక్టర్ జయశ్రీ, ఫాస్ట్ ప్రెసిడెంట్ సిడబ్ల్యూసి చైర్మన్ బండారు జయశ్రీ, ఫాస్ట్ ప్రెసిడెంట్ కల్పన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లావణ్య తమ కాలర్ను కొత్త ప్రెసిడెంట్ అరుణకు అందించారు. అదేవిధంగా సెక్రటరీ జ్యోతి చాటర్ నూతన సెక్రటరీ అసలేషకు అందజేశారు.



తదనంతరం ఇన్స్టాలేషన్ ఆఫీసర్ బండారు జయశ్రీ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నందు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ నిమ్మయ్య, ఇన్నర్ వెల్ సభ్యులు భువనగిరి రోటరీ క్లబ్ భువనగిరి, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్, ప్రెసిడెంట్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# గీత దాటుతున్న వారిపై వేటు వేయాలి

**- కోరుకంటి చందర్‌కు మండల బిఆర్‌ఎస్ నేతల వినతి**



పాలకుర్తి, ప్రభాతవార్త.
పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి అన్ని విధాల లాభ పడ్డ కొందరు బిఆర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు మండల బిఆర్‌ఎస్ నాయకులు విన్నవించారు. బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా బిఆర్‌ఎస్ పార్టీతో లబ్ధి పొందిన ఆ కొంత మంది నేడు తమ స్వార్థం కోసం కోరుకంటి చందర్‌పై నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిపై జిల్లా పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తక్షణం వీరిని పార్టీ నుంచి తొలగించాలని, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. రెండు పర్యాయాలు బిఆర్‌ఎస్ పార్టీ జెండాతో జడ్పీటీసిగా గెలుపొందిన సంధ్యారాణి నేడు పార్టీ నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఏనాడు కూడా పార్టీలో నిబద్ధతతో లేని సంధ్యారాణి నేడు పార్టీ గీత దాటడం అవివేకమని వారు అన్నారు. అలాగే టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిస్తున్న మిర్యాల రాజిరెడ్డి ఈ రోజు పాదయాత్ర పేరుతో బయలు దేరడం ఆయనకే చెల్లిందని అన్నారు. కార్మికుల సమస్యలను గాలికి వదిలి నేడు పాదయాత్రతో గల్లీల్లో తిరగడం కాలనీవాసులు గోబ్యాక్ అని ఎదురు తిరగడం పట్ల వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని పాలకుర్తి బిఆర్‌ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్‌గా కొంకటి లక్ష్మి నారాయణ పార్టీ పేరుతో గెలిచి పార్టీకి వెన్నుపోటు పొడిచే విధంగా వ్యవహరించడం ఆక్షేపనీయమని అన్నారు. కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోవాలని వారు అన్నారు. ఈ అసమ్మతి నాయకుల వ్యవహారాన్ని ఆదిలోనే అంతం చేయాలని, దీని కోసం కోరుకంటి చందర్ వీరిని తక్షణం పార్టీ నుంచి బహిష్కరించాలని మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇంజపురి నవీన్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎర్రం స్వామి, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, వేంనూర్ సర్పంచ్ కోల లత, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్, కొత్తపల్లి సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్, రామారావుపల్లె సర్పంచ్ షేర్ల లక్ష్మీపతి, పుట్నూర్ సర్పంచ్ రావుల శారద సాగర్, జయ్యారం సర్పంచ్ చింతకింది నర్సమ్మ, గుడిపల్లి సర్పంచ్ కొప్పు పుష్పలత, రాజేశం, ఇతర బిఆర్‌ఎస్ నాయకులు ముల్కాల కొంరయ్య, చింత కింది సత్యనారాయణ, కాసర్ల కిరణ్, పుట్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, రైతు మదన్ మోహన్ రావు, మాదాసు సతీష్, గుల్ల శ్యాం, నర్వెట్ల తిరుపతి తదితర బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

# బిఆర్‌ఎస్ పార్టీకి అండగా నిలవాలి

**- సింగరేణి కార్మిక వర్గాన్ని కోరిన ప్రజా ఆశీర్వాద యాత్ర**
**- బాదయి బాట పట్టిన ఆ అయిదుగురు**
**- 1వ గనిలో గేట్ మీటింగ్ నిర్వహించిన అసమ్మతి నేతలు**



గోదావరిఖని, ప్రభాతవార్త
కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలని తలపెట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర నేటికి మూడవ రోజుకు చేరుకుంది. ఆర్జీ 1 జిడికె 1వ ఇంక్లయిన్ గని మీద చేపట్టిన ఈ యాత్రలో భాగంగా కార్మికులను వారు కలిశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులకు వివరించి, భవిష్యత్‌లో బిఆర్‌ఎస్ పార్టీకి సింగరేణి కార్మికులు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, జడ్పిటిసి కందుల సంధ్యారాణి, అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ సింగరేణి కార్మికుల అభివృద్ధి కోసం ఎన్నో విధాలుగా కృషి చేస్తూ నిరంతరం కార్మిక పక్షపాతిగా పని చేస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం నుంచి కెసిఆర్ నిండుగా ఆశీర్వాదం ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోఉన్న అన్ని నియోజక వర్గాలకి భిన్నంగా రామగుండం నియోజక వర్గం ఉందని, దాన్ని సింగరేణి కార్మికులు గుర్తించాలని అన్నారు. కెసిఆర్ కన్న కలలకు విరుద్ధంగా ఎమ్మెల్యే చందర్ ప్రవరిస్తున్నారని అన్నారు. అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతూ కింది స్థాయి క్యాడర్‌ను అణగదొక్కుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. మన ప్రాంతం అభివృద్ధి కోసం కష్టపడుతాడని మన బిడ్డే కదా అని గెలిపించుకున్నందుకు మన కడుపు మీద తన్నే స్థాయికి ఎమ్మెల్యే చేరుకున్నారని అన్నారు. తెలంగాణకి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని, ఆనందం పొందుతున్న ఎమ్మెల్యే చందర్‌కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రామగుండంలో బిఆర్‌ఎస్‌పార్టీ గెలువాలంటే స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చాలని ఈ సందర్భంగా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న అభ్యర్థులు కోరారు. మాలో టికెట్ ఎవరికి ఇచ్చినా కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో వారితోపాటు నూనె కొమురయ్య, అంజి, రమేష్, సతీష్, నరేష్, సాగర్ తదితరులున్నారు. ప్రభుత్వ పథకాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్రకు అడుగడుగునా అడ్డు తగులుతూ పైశాచిక

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం



ఆలేరు, జూలై 17, ప్రభాతవార్త:
ఆలేరు మున్సిపల్ పరిధిలో ఎనిమిదవ వార్డుకు చెందిన పాశికంటి శ్రీనివాస్‌కు ఇటీవల నూతన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయడంతో సోమవారం స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్‌లో ఆలేరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాస్ దనంజయ్య, అధ్యక్షతన ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు బేతి రాములు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, బొట్ల సంపత్, గుజ్జ అశోక్, చిట్టిమిళ్ల వెంకటేష్, చింతకింది రాములు, ఎలగందుల రామారుషి, చిట్టిమిళ్ల సిద్దులు, భువనగిరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేబు దొంగ అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, జూలై 17 ప్రభాతవార్త




జన సమ్మర్ధం ఉన్న చోట దొంగతనాలు చేసే పిక్‌పాకెటర్‌ను సోమవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 15న మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పలువురి జేబులు కత్తిరించిన ఏపిలోని నందిగామకు చెందిన దాసరి బాజిని అరెస్ట్ చేసి రూ.8వేల నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితున్ని కోర్టుకు రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. రూరల్ ఎస్ఐ నర్సింహులు, సిబ్బందిని సిఐ అభినందించారు.




## ఘనంగా పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పట్టణంలోని అశోక్ నగర్ వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతురాజు విన్యాసాలు,పులి వేశాధారణలు ఆటపాటలు అందరిని అలరించాయి. అమ్మవారి అవతారాలలో బోనాలు పాటలతో నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్, ప్రిన్సిపల్ బుచ్చారావు, మహేందర్, ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## టిఎస్‌సిపిఎస్‌ఇయు రథయాత్రకు పిఆర్‌టియు సంపూర్ణ మద్ధతు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




రాష్ట్రంలో సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులం దరికీ వెంటనే రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి ట్రినిటి డిగ్రీ కళాశాలలో టిఎస్‌సిపిఎస్‌ఇయు జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్‌తో కలిసి రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. టిఎస్‌సిపిఎస్‌ఇయు రథయాత్రకు పిఆర్‌టియు తరుపున సంపూర్ణ మద్ధతు తెలిపారు. ఈ కొత్త పెన్షన్ విధానం వల్లఉపాధ్యాయ, ఉద్యోగ లోకానికి తీరని నష్టం వాటిల్లుతుందని, దీన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎస్‌సిపిఎస్‌ఇయు జిల్లా అధ్యక్షులు ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన సాయంత్రం 5గంటలకు మంథని డివిజన్ కేంద్రంలో, అలాగే 23న ఉదయం జిల్లా కేంద్రంలో రథయాత్ర సందర్భంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు క్రిష్ణమూర్తి, కుమార్, రఘుబాబు, వొల్లె శ్రీనివాస్, పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న ముత్తారంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్స్‌లో ఈ నెల 19న విద్యుత్ వినియోగదారుల సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు సిజిఆర్ఎఫ్ 1 చైర్మన్ ఎన్.వి.వేణుగోపాల్ చారి తెలిపారు. ఈ సదస్సు సందర్భంగా లోకల్ కోర్టులో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో విద్యుత్ పునర్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపల ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వడకానికన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు, క్యాటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులను అందజేయాలని తెలిపారు. ఈ ఫిర్యాదులను ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరించబడుతుందని తెలిపారు. ముత్తారం, మంథని, కమాన్‌పూర్, బేగంపేట, ఎక్లాస్‌పూర్ మండలంలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు లేదు
- మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని కెటిఆర్‌కు హితవు
- దేశ సమైక్యత కోసం కృషి చేస్తుంది రాహుల్ గాంధీ
- 24 గంటల విద్యుత్ సరఫరా కాంగ్రెస్ పుణ్యమే
- బిఆర్ఎస్ కేబినెట్‌లో 90 శాతం చంద్రబాబు టిడిపిలో ఉన్నవారే
- చంద్రబాబు డైరెక్షన్‌లోనే బిఆర్ఎస్ నడుస్తోంది.
- రేవంత్‌రెడ్డి చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని కెటిఆర్‌కు హితవు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ధ్వజం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని రాహుల్‌గాంధీని విమర్శించే స్థాయి మంత్రి కెటిఆర్‌ది కాదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కెటిఆర్ జగిత్యాల పట్టణ సందర్శన సందర్భంగా రాహుల్‌గాంధీపై విమర్శలు చేయడంపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్‌గాంధీకి ఎడ్లు తెలియవు,వడ్లు తెలువదు అన్న కెటిఆర్ వ్యాఖ్యలపై ఎడ్లు,వడ్లు,ఎవుసం నీకు తెలుసా అని కెటిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్నించారు.మీలాగా వాస్తవాలను వక్రీకరించడం రాహుల్‌గాంధీకి తెలియదని ఎద్దేవా చేశారు.పూటకో మాట మాట్లాడే వాడివి నువ్వు అని కెటిఆర్‌పై జీవన్‌రెడ్డి నిప్పులు చెరిగారు.రాహుల్‌గాంధీ స్థాయి ఎక్కడా నువ్వు ఎక్కడ అని కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత విద్యుత్ ప్రారంభించనప్పుడు కెటిఆర్‌కు కనీసం ఉచిత విద్యుత్ అంశంపై అవగాహన అయినా ఉందా,ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఉపాధి కోసం విదేశాల్లో ఉన్నది మరిచిపోయావా అని కెటిఆర్‌కు గుర్తు చేశారు.రాహుల్‌గాంధీ జోడో యాత్ర కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు దేశ సమైక్యత కోసం కృషి చేశారని,త్యాగాల పార్టీ కాంగ్రెస్,కాంగ్రెస్ ఎన్నికల్లో వాగ్దానం చేయకపోయినా రైతులను రుణ విముక్తి చేయాలని ఏక మొత్తంలో లక్ష ఋణమాఫీ చేశామని చెప్పారు.తెలంగాణలో రైతులు విద్యుత్‌పై అధికంగా ఆధారపడుతుండడంతో రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్ర విభజనలో అధికంగా విద్యుత్ కేటాయించామని గుర్తు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా 9 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చామని గుర్తు చేశారు.రుణాలు సకాలంలో చెల్లించిన రైతులకు రూ.5 వేలు ప్రోత్సాహం ఇచ్చామని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.కల్లం కాడ వడ్లు జోకినం,దేశంలో ఎక్కడా లేనప్పుడు ఉచిత విద్యుత్ అందించామని,పరిశ్రమలకు కోత పెట్టి వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేశామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.రుణమాఫీ చేయకుండా నాలుగేళ్లు గడుస్తున్న మాట దాటవేసే దోరణి అవలంభిస్తోందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇస్తామంటే 16 మంది కెబినేట్‌లో మంత్రుల్లో ముగ్గురు మినహా అందరూ టిడిపి నుండి వచ్చిన వారేనని గుర్తు చేశారు.ఇప్పుడు సాగుతున్న కేబినేట్ చంద్రబాబు మంత్రి వర్గమని జీవన్‌రెడ్డి ద్వజమెత్తారు.ప్రతి క్వింటాలుపై ప్రతి రైతు వేలు నష్టపోతున్నారని,ధర్మకాంట తూకం లెక్కలోకి తీసుకోకుండా మళ్లీ తక్‌షీట్‌ను తెరపైకి ఎందుకు తీసుకువచ్చారని కెటిఆర్‌ను ప్రశ్నించారు.కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించకపోవడం మీ చేతకానితనం కాదా అని ముఖ్యమంత్రిపై జీవన్‌రెడ్డి నిప్పులు చేరిగారు.రాష్ట్రంలో ఐటిఐఆర్‌ను కొనసాగించలేకపోవడం మీ వైఫల్యం కాదా అని నిలదీశారు.రైతుకు సరిపడే నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని,రాబోయే శాసనసభ ఎన్నికలు తెలంగాణ రైతులు విద్యుత్ సరపరాపై రెఫరండం జరుగుతుందని పేర్కొన్నారు.చంద్రబాబు కాలం నుండి విద్యుత్ సరఫరాపై ఫైల్స్ బయట పెడుతామంటున్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఫైల్స్ ఎందుకు బయటపెడుతలేరని ఎమ్మెల్సీ ప్రశ్నించారు.సిఎండి ప్రభాకర్ రావు పట్ల తమకు విశ్వాసం ఉందని,ఈ ఆరు నెలలుగా వ్యవసాయానికి ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేశారో శ్వేతపత్రం విడుదల చేయమని చెప్పాలన్నారు. డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేంధర్‌రెడ్డి,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు బండ శంకర్,కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ నక్క జీవన్,జున్ను రాజేంధర్,పుప్పాల అశోక్, మునేంధర్‌రెడ్డి, చందారాధా కిషన్,చాంద్‌పాషా,కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్,మైనార్టీ సెల్ పట్టణ కార్యదర్శి హబీబ్, యూత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,సంగనబట్ల దినేష్, ప్రభాకర్, మహిపాల్, బీరం రాజేశం,సర్పంచ్‌లు నిశాంత్‌రెడ్డి, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## రామంచలో పోలీస్ శాఖ అధ్వరంలో అవగాహన సదస్సు

- ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు, నెంబర్ ప్లేట్ తప్పనిసరి
- మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే శిక్ష తప్పదు
- తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామంచ గ్రామంలో జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం రోజున గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ట్రాక్టర్లు నడిపే డ్రైవర్లు ట్రాక్టర్‌కు తప్పని సరిగా రేడియం స్టిక్కర్లు, నెంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, తగిన ఇన్సూరెన్స్ పత్రాలు కూడా ఉండాలన్నారు. మైనర్ల చేతికి వాహనం ఇవ్వరాదని, ఒకవేళ ఇచ్చిన క్రమంలో ప్రమాదం జరిగితే ఇచ్చిన వారితో బాటు వాహనం నడిపి ప్రమాదానికి కారణమైన మైనర్లపై చట్టపర శిక్ష తప్పదన్నారు. ఈ మధ్య సెల్‌ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయడం వలన కూడా తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయ్యడం, మద్యం త్రాగి వాహనాలు నడపే క్రమంలో పోలీసులు నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భాలలో పట్టుబడితే కేసులు తప్పవన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా నెంబర్లు, ఏటీఎం కార్డు పిన్ నెంబర్లు, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని, లాటరీల పేరుతో డబ్బులు అడిగితే ఎవరికి డబ్బులు ఆన్‌లైన్‌లో పంపించవద్దని, చిన్న చిన్న విషయాలకే గొడవలు పడి కేసులు, కోర్టుల చుట్టు తిరిగి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా ఒకే బైక్‌పై ముగ్గురు యవకులు త్రిబుల్ రైడ్ చేయవద్దని, ఫలితంగా ప్రమాదాలకు గురికావద్దని సీఐ హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల గొప్పతనాన్ని గుర్తించాలని, వాటిని నిరంతరం రక్షించే బాధ్యత అందరిపై ఉంటుందని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మాధవి-తిరుపతి, ఎస్సై సామల రాజేశ్, ఉపసర్పంచ్ ఒంటెల కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు, డ్రైవర్లు, గ్రామ యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల పెంపు జీవో అమలు చేయాలి

- జిపి సిబ్బంది సమ్మె పట్ల వివక్ష తగదు - సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్‌బాబు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ కార్మికుల సిబ్బంది చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. సిఐటియు అధ్వర్యంలో ఆర్‌డివో ఆఫీస్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 12769 గ్రామలలో పల్లె ప్రజలకు ప్రత్యేక్షంగా సేవలందిస్తున్న 50వేల సిబ్బంది 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఎమాత్రం స్పందించడకుండా వివక్ష పాటించడం తగదని అన్నారు.సిఎం కేసిఆర్ వాగ్ధానం చేసి 9 సంవత్సరాలు గడిచిన ఎలాంటి అమలు చేయాలేదని అన్నారు. వేతనాల పెంపు కోసం ప్రభుత్వం రుపోందించిన జివో 60 ప్రకారం గ్రామపంచాయితీల సిబ్బందికి 19 వేల రుపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచక పోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు సరైన భోజనం చేయలేకపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచడకుండా పని భారం పెంచడానికి జీవో నెంబర్ 51 రుపొందిచి కార్మికుడికి ఒకే పని అనేక పనులు చేయాలనే మల్టిపర్పస్ విధానాన్ని ప్రవేశ పెట్టడం సరికాదని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకార్యన్ని కల్పించకపోవడం అన్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూషం రమేష్, ఎంపిటిసి మల్లారపు అరుణ్ కుమార్, ఎర్రవెల్లి నాగరాజు, ఉపసర్పంచ్ అశోక్, సదానందం, శ్రీరామ్, కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, నర్సయ్య, గణేష్, అజయ్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల పతకాల పంట




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఈ నెల 15, 16వ తేదీల్లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం, యూసుఫ్ గూడ, హైదరాబాద్‌లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ సిప్‌లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు అండర్ 14 విభాగంలో పోటీ పడి పలు పతకాలు సాధించారు. పానుగంటి అశ్విత్ (గోల్డ్ మెడల్), కొయ్యడ గౌతమ్ (సిల్వర్ మెడల్), అమృతేశ్వర్, ఎ.నవదీప్, ఎం.మన్విత్ రెడ్డిలు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, అందుకే మా పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పతకాలు సాధించి, పాఠశాలకు వన్నె తెచ్చి విద్యార్థులను, కరాటు మాస్టర్ మల్యాల రామస్వామిలను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, పిఇటి నవీన్ తదితరులున్నారు.

## టిఫిన్ బైటక్‌లో పాల్గొన్న ఎంపి అర్వింద్



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని గండి హానుమాన్ దేవస్థానం పరిధిలో టిఫిన్ బైటక్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ ఎంపి అర్వింద్ దర్మపురి హాజరై మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్రంలో బిజెపి గెలుపు దిశగా కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, నాయకులు డా.జెఎన్.సునీత వెంకట్, సాంబారి ప్రభాకర్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, ముద్దం సత్యనారాయణగౌడ్, పంచర విజయ్, జకరయ్య, బొడ్ల రమేష్, వి.శేఖర్, బూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రతపై అవగాహన డ్రైవ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిలో ప్రమాదాలు తగ్గించేందుకు సురక్షిత పని విధానాలు, పద్ధతుల అమలుపై, భద్రతపై అవగాహన డ్రైవ్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం సాంబయ్య, ఎస్ఓఎం, ఎస్ఎంటిసి, బిపిఎ రీజియన్‌విజయ్ కుమార్ కార్మికులను ఉద్దేశించి భద్రతపై అవగాహన కల్పించారు. పని చేసే ప్రతీ వ్యక్తి కూడా రక్షణతో కూడినటువంటి ఉత్పత్తిని సాధించాలని, ప్రతీ ఒక్కరూ తాను తన కుటుంబంలో సంతోషంగా జీవనం గడపాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు బండి సత్యనారాయణ, సైదులు, ఎస్వి.రామమూర్తి, ఎ.ఓదెలు, డి.రమేష్‌బాబు, పి.శ్రీనివాస రావు, ఎం. సత్తయ్య, ఎ.శివకుమార్, ఎస్.శ్రీను, జి.హనుమంత రావు తదితరులున్నారు.



# రైతులను కాపాడే నాయకుడే కేసీఆర్



**వీణవంక, ప్రభాత వార్త:** కాంగ్రెస్ లాంటి దుష్టశక్తులు ఎన్ని కుట్రలు పన్నినా... రైతులను కాపాడే నాయకుడే సిఎం కేసీఆర్ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ వీణవంక మండల కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జీ ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుడి దిష్టిబొమ్మ కు పాడి కట్టి శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట కరీంనగర్ కు వెళ్ళే ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద అంత్యక్రియలు చేశారు. అనంతరం వీణవంక రైతు వేదికలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నీల కుమార్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, సర్పంచులు సౌజన్య తిరుపతి రెడ్డి, లక్ష్మి మహేందర్ రెడ్డి, పోతుల నర్సయ్య, ఉప సర్పంచ్ భానుచందర్, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బాగోగులు చూసేది కెసిఆర్ ప్రభుత్వం

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్**



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** రైతులు బాగోగులు చూసేది కెసిఆర్ ప్రభుత్వం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. సోమవారం ఇబ్రహీపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి రైతులను గోసపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి అదే పనిచేస్తుందని విమర్శించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలు వ్యవసాయంపై కాంగ్రెస్ నేతల అవగాహన లేమికి నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్, ఎరువులు, నీళ్ళు ఇవ్వకుండా ప్రాజెక్టులు కట్టకుండా చెరువులు బాగు చేయకుండా వ్యవసాయాన్ని అధోగతి పాలు చేసి రైతన్నల ఆత్మహత్యలకు కారణమైందని ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న తెలంగాణ రైతుల కడుపులు కొట్టే విధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారాని విమర్శించారు. రైతులకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలన్న వాఖ్యలపై రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ భేషరత్‌గా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గంటల పాటు కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్ ఏనాడైనా మూడు గంటల పాటైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. నాడు ఎరువుల దుకాణాల ముందు చెప్పుల వరుసలు, విత్తనాల దుకాణాల ముందు క్యూలెన్లు ఉండేవి కావా అని ప్రశ్నించారు. ఎండకాలం వచ్చిందంటే ఎండుతున్న పంటల కోసం రైతులు సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేసేవారాని, 2014 తర్వాత సిఎం కెసిఆర్ నేతృత్వంలో రైతుల కోసం ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేస్తూనే, మరోవైపు రైతుబంధు వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేశారాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకటరావు, ఎంపిపి జాజాల భీమేశ్వరి జగన్, జడ్పిటిసి భారతి రమేష్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం సర్పంచ్ నేమూరి లత సత్యానారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మెయిల్ మానిటరింగ్ యూనిట్ ప్రారంభం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి డివిజన్‌లో మెయిల్ మానిటరింగ్ యూనిట్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉత్తరాలను త్వరితగతిన చేరవేయడానికి మెయిల్ మానిటరింగ్ యూనిట్‌ను ప్రారంభించడం జరిగిందని, ఇందుకు గాను ప్రజలందరూ స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్టు ఉత్తరాలు పంపించే టప్పుడు చిరునామాతోపాటు ఎవరికైతే పంపిస్తున్నారో వారి ముబైల్ నెంబర్ కూడా చిరునామాలు ఇచ్చినట్లయితే వారికి ఉత్తరాలను త్వరితగతిన చేరవేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న నూతన డిఎస్‌పి వెంకటస్వామి



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని సోమవారం ఖమ్మం నుండి జగిత్యాల డిఎస్‌పి గా బదిలీ అయిన డిఎస్‌పి వెంకటస్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రంతో పాటు తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ, కొండగట్టు అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తో పాటు ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.

## అసమ్మతి వాదుల ప్రచారంపై ఖండన

**- ఆ ఐదుగురిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వినతి**

**- పార్టీ హైకమాండ్‌ను కోరిన జనరల్ బాడీ సమావేశం**

**- పాల్గొన్న ఎమ్మెల్యే చందర్, క్రమశిక్షణ కమిటీ**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై ఆరోపణలు చేస్తూ ప్రజలలో చేస్తున్న ఆరోపణలను నియోజక వర్గం జనరల్ బాడీ సమావేశం ఖండించింది. సోమవారం నాడు ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గం స్థాయి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశంనకు క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు పిటి.స్వామి, సభ్యులు తోడేటి శంకర్ గౌడ్, ఆముల నారాయణ, జడ్పిటిసి ఎర్రం స్వామి పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు, పట్టణ అధ్యక్షులు కో ఆప్షన్ సభ్యులు, అధికార ప్రతినిధులు మాట్లాడుతూ అందరూ కూడా గత రెండు మూడు రోజుల నుంచి పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటున్న కందుల సంధ్యారాణి జడ్పిటిసి పాలకుర్తి, కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య, కొంకటి లక్ష్మినారాయణ మాజీ మేయర్, మిర్యాల రాజిరెడ్డి జనరల్‌సెక్రటరీ టిబిజికెఎస్, బయ్యపు మనోహర్ రెడ్డిలు చేస్తున్న బిఆర్ఎస్‌పార్టీ వ్యతిరేక కార్యక్రమాలని ముక్తకంఠంతో ఖండించారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి వలనే ఈ ప్రాంతానికి మెడికల్ కాలేజీ, సీనియర్ సివిల్ కోర్టు, సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే చందర్‌పై దుష్ప్రచారం చేసే నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు పార్టీ అధిష్టానంకు పంపిన లేఖలో కోరారు. బిఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగిస్తున్న నాయకులను పార్టీ నుంచి తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ మేరకు ఫిర్యాదు పార్టీ అధిష్టానంకు పంపించారు.

# కరీంనగర్ వార్త

## కొండగట్టులో గ్రీన్ ఛాలెంజ్ కాదు... టికెట్ ఛాలెంజ్

**మల్యాల, ప్రభాత వార్త:** కొండగట్టులో వచ్చి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని చేపట్టిన రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ చేపట్టింది గ్రీన్ ఛాలెంజ్ కాదని చొప్పదండి ఎమ్మెల్యే టికెట్ ఛాలెంజ్ అని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు విమర్శించారు. ఇన్నాళ్ళు టికెట్ పై ఆశ పెట్టుకున్న ఎమ్మెల్యేకు కేటిఆర్ అవకాశం కల్పిస్తారని అనుకున్నప్పటికి ఏదో తేడా వచ్చి ఎంపి సంతోష్ కుమార్ రప్పించి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టి తన టికెట్ ఛాలెంజ్ చూపించుకున్నారని ఆయన విమర్శించారు. సిఎం కేసీఆర్ ప్రకటించిన 100 కోట్లలో ఇప్పటి వరకు ఎన్ని కోట్లు ఖర్చు చేశారో శ్వేతపత్రం ప్రకటించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. కొండగట్టు పైన ఇప్పటికి పారిశుధ్య సిబ్బంది కొరతతో పాటు మంచినీటి సమస్య కొనేరు నీటి నింపక పోవడం వల్ల మురికినీరులోనే పుణ్యస్నానాలు చేస్తున్న సమస్య భక్తులను వెంటాడుతుందని ఇవన్ని పోగా ఎంతో దట్టమైన అడవిని పట్టుకుని గ్రీన్ ఛాలెంజ్ అని కార్యక్రమం పెట్టి ప్రజలను పక్కదోవ పట్టించి అక్రమాలకు పాల్పడే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. మంత్రులు, ఎంపి పర్యటన సందర్భంగా విరుద్ధంగా భక్తులను గంటల తరబడి దర్శనాలకు నిలిపివేసి వారిని ఇబ్బందుల పాలు చేసి అన్ని ఉన్న అటవీ ప్రాంతంలో మళ్ళీ మొక్కలు నాటడం వెనుక అందరిని వెంటనే ఆయన ప్రశ్నించారు.

## కోతులను తరిమికొడుతున్న అనుకోని అతిథి కొండముచ్చు



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండల కేంద్రంలో నిత్యం వందలాది కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎక్కడి నుండో వచ్చి కొండముచ్చు ప్రజల కష్టాలను తీరుస్తుంది. ఇటీవల మల్యాలలో ఎక్కడ చూసిన గుంపులుగా కోతుల దండు ఇండ్లపై చొరబడి ఏకంగా తిండి పదార్థంతో పాటు జనాలపై దాడులు గురిచేస్తూ ఉన్న సమయంలో, దానికి వీరు గుడుగా... ఎక్కడ నుండో ఓ కొండెంగ మల్యాలలో ప్రవేశించడంతో అది పలు వాడలు తిరుగుతూ ప్రజలు పెడుతున్న ఆహారాన్ని తింటూ సంతరించడంతో మల్యాలలో కోతులు ఒకేసారి దాని భయానికి పరారయ్యాయి. కాగా మల్యాలకు అనుకోని అతిథిగా వచ్చిన కొండముచ్చుకు పలువురు దగ్గర తీసుకుని దానికి ఎంతటి ఆహారాన్ని అయినా అందించేందుకు సిద్ధపడుతున్నారు.

## మల్యాల లో ఒంటి కాలుపై పారిశుద్ధ్య కార్మికుల నిరసన

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం మల్యాల మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 12 రోజులుగా చేపడుతున్న సమ్మెను పట్టించుకోకపోవడం విచారకరమని, బంగారు తెలంగాణలో పల్లె పల్లెనా పారిశుద్ధ్య సిబ్బంది ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పచ్చదనం వెళ్ళు విరుస్తూ ఎన్నో అవార్డులు సాధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని కార్మిక సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ముందు కూడా బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల శాఖ అధ్యక్షులు కోరవు మల్లేశం, ఉపాధ్యక్షులు మేక దేవమ్మ, ప్రధాన కార్యదర్శి మ్యాదరి సుదర్శన్, కోశాధికారి మల్లేశం, సహాయ కార్యదర్శి బొల్లారం రాజు తో పాటు కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమ్మెతో...పారిశుద్ధ్య ట్రాక్టర్‌తో డ్రైవర్ అవతారమెత్తిన సర్పంచ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు సోమవారం డ్రైవర్ అవతారమెత్తారు. సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. పంచాయతీ కార్మికుల సమ్మెతో మండల కేంద్రంలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకపోగా, స్పందించిన సర్పంచ్ తాత్కలికంగా ప్రైవేట్ కార్మికులను ఏర్పాటు చేసి తానే స్వయంగా పంచాయతీకి చెందిన పారిశుద్ధ్య ట్రాక్టర్‌ను నడిపిస్తూ గ్రామంలో పేరుకపోయిన చెత్తచెదారాన్ని శుభ్రం చేశారు. వర్షాకాలం ఆరంభమయిన దృష్ట్య గ్రామంలో సీజన్ వ్యాదులు ప్రభలకుండా ముందు జాగ్రత్తగా ఒక వైపు గ్రామంలోని చెత్తను తొలగిస్తూ మరోవైపు గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. పంచాయతీ కార్మికుల సమ్మెతో ఒక గ్రామ సర్పంచ్ డ్రైవర్‌గా స్వయంగా పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను నడుపుతూ గ్రామంలో పేరుకపోయిన చెత్తను తొలగిండం గ్రామంలోని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్‌లతో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మూడు గంటల కరెంటు కావాలానా?
## మూడు పంటలు కావాలా...?

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల చల్‌గల్ గ్రామంలో రైతువేదిక వద్ద వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులతో కలిసి సమావేశం నిర్వహించి,కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక విధానాలపై రైతులతో కలిసి నిరసన తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,ఎఎంసి చైర్మన్ నక్కల రాధ,ప్యాక్స్ మహిపాల్‌రెడ్డి,రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,జిల్లా సభ్యులు బాల ముకుందం,ఎఎంసి వైస్ చైర్మన్ అసిఫ్,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం కేంద్రానికి చెందిన చిన్ని పెల్లి రాజు అనే ఆటో డ్రైవర్ వారం రోజుల నుండి పక్షవాతానికి గురై నిస్సహాయ స్థితిలో ఇంట్లోనే పడి ఉండడాన్ని గమనించిన వాయుపుత్ర ఆటో యూనియన్ సభ్యులు ఔదారాన్ని చాటారు. కుటుంబం స్థితిగతులను ఆలోచించి తోటి ఆటో డ్రైవర్లు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కాల్వశ్రీరాంపూర్ వాయుపుత్ర ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి చాంద్‌పాషా,ఉపాధ్యక్షులు మేకల కుమార్,కమిటీ సభ్యులు అల్లెంకి అశోక్,అల్లం శంకర్,ఇంజన్ ప్రవీణ్,చంద్రమౌళి,సంపత్, నరేష్,సాగరు, ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఉద్యోగుల సంఘ
## నాయకులకు ఘనంగా సన్మానం

***ఆలేరు, జూలై 17, ప్రభాతవార్త:***

ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్ లను సోమవారం నాడు ముదిరాజ్ మహాసభ జిల్లా అద్యక్షులు కొలుపుల హరినాథ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ, ప్రసాద్‌లు తమ విదులను నిర్వహిస్తూ, ముదిరాజ్ కుల సభ్యులతో పాటు ఇతర వెనుకబడిన కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని చెప్పారు. ముదిరాజ్ సంఘంతో పాటు వీరు నిర్వహించే విధులలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాశించారు.

## బిబిరాజ్‌పల్లి గ్రామంలో
## బిఆర్ఎస్ అనుబంధ కమిటీలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బిబిరా జ్‌పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ బలభక్తుల కిషన్, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం భారీ ఎత్తున జరపడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ తిరుపతి,సర్పంచ్ వసంతతిరుపతి,ఎంపిటిసి గోలి గంగారెడ్డి,ఉప సర్పంచ్ రాజేంధర్,గ్రామ యూత్ అధ్యక్షులు రాజకుమార్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బొల్లం రమేష్,చందోళి ప్యాక్స్ చైర్మన్ వెంటక మాధరరావు,గ్రామ పెద్దలు ఆత్మ చరణ్‌రావు,రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ ఒరుగంటి అశోక్‌రావు,మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,ఎక్స్ సర్పంచ్ దాసరి శంకరయ్య,మండల యూత్ కన్వీనర్ రామచంద్ర రెడ్డి,మండల యూత్ ఉపాధ్యాక్షులు మాటేటి తిరుపతి,కడబండ సుధాకర్,మాజీ ఎంపిటిసి రమగంగరాజం,కల్లూరి నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై
## తపస్ రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యచరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



రాష్ట్రంలోని ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఉద్యమ కార్యాచరణ జిల్లాలోని ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం స్థానిక గీత గ్రంథాలయంలో జిల్లాలోని మండల అధ్యక్ష,కార్యదర్శులచే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యాక్షులు అయిల్నేని నరేంధర్‌రావు మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు జరగవలసిన ఉద్యమ కార్యచరణ వివరించడం జరిగింది. జులై 18 నుండి 22 వరకు స్కూల్ స్థాయి నుండి కాంప్లెక్స్ స్థాయి వరకు ప్రతి ఉపాధ్యాయుని సంతకాలు సేకరించి చీఫ్ సెక్రటరీ తెలంగాణకు మెయిల్ ద్వారా పంపాలని తెలియజేయడం జరిగింది. జులై 25 మండల స్థాయి నిరసన కార్యక్రమాలు,జూలై 31 రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాలు,ఆగస్టు 5 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా,ఆగస్టు 19న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాష్ట్రస్థాయి మహాధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య,ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు,రాష్ట్ర ఉపాద్యాక్షుడు ఒడ్నాల రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు,ఎలిగేటి రాజేంద్రప్రసాద్,జిల్లా ఆర్థిక కార్యదర్శి గడ్డం మైపాల్‌రెడ్డి,జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## దాచారంలో పలువురికి
## మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

మోత్కూరు ప్రభాతవార్త:

మండలంలోని దాచారం గ్రామంలో మారుపాకల మురళి చనిపోయినందున బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ వారి యొక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, వారికి గాను రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు.

# హుజూరాబాద్ వార్త

## మడేలేశ్వరస్వామి బోనాల పండుగను
## ఘనంగా నిర్వహించుకోవాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణ శాఖ రజక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19న బుధవారం రజకుల కులదైవం మడేలేశ్వర స్వామి దేవునికి బోనాల పండుగ చేయడానికి నిర్ణయించడం జరిగిందని, బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని పట్టణ అధ్యక్షులు వరగంటి సదానందం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రజక కులస్థులు అందరూ కుటుంబ సమేతంగా బుధవారం ఉదయం 10 గంటల నుండి గాంధీ చౌరస్తా నుండి బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి మడేలేశ్వర స్వామికి బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాసమల్ల రవి కుమార్, బూరుగుపల్లి రాము, బూరుగుపల్లి కిరణ్, రజక కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.చంద్రశేఖర్‌ను పరామర్శించిన
## ఎంపి అర్వింద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి సీనియర్ నాయకులు ఎల్.చంద్రశేఖర్ తండ్రి ఎల్.జి రామ్ ఇటీవల మృతి చెందగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ సోమవారం ఎల్.చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌జి రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ ఎల్‌జి రామ్ జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. బలహీన వర్గానికి చెందిన ఎల్‌జి రామ్ స్వశక్తితో ఎదిగి జగిత్యాల ప్రాంతంలో తిరుగులేని వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ సందర్భంగా ఎంపి వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిప్రవీణ్,నియోజకవర్గ ఇంచార్జీ మదన్మోహన్,నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,పడాల తిరుపతి,వీరబత్తిని అనిల్,జగదీష్,పవన్‌సింగ్ తదితరులున్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన గంగదారి నారాయణకు చెందిన గేదె టేకులకుంట శివారులో సోమ వారం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. గేదె సుమారు పదివేల విలువ ఉంటుందని బాధితుడు తెలిపారు.

# మూడు గంటలు కావాలా... మూడు పంటలు కావాలా...

**- ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ కుట్రలను రైతులు గమనించాలి**
**- కెసిఆర్‌తోనే రైతులకు భవిష్యత్**
**- రైతు బంధు సమితి అధ్యక్షుడు కుమార్ యాదవ్**



రామగిరి, ప్రభాతవార్త.
కాంగ్రెస్ చెప్తున్నట్లు వ్యవసాయానికి మూడు గంటల ఉచిత విద్యుత్ కావాలా ? లేక కెసిఆర్ అవలంబిస్తున్న మూడు పంటలు కావాలా... రైతులు తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మేదరవేన కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రత్నాపూర్ రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటలు ఉచిత విద్యుత్ చాలని హేళన చేస్తున్నాడని విమర్శించచారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు మాటలకు కొనసాగింపుగా రేవంత్ తెలంగాణ వ్యవసాయాన్ని ధ్వసం చేయడానికి కుట్ర పన్నుతున్నాడని ఆయన విమర్శించారు. ఒకవైపు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతును రాజును చేయడమే లక్ష్యంగా 24గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడిసాయంగా రైతు బంధు, రైతు మృత్యువాత పడితే ఆయన కుటుంబానికి అండగా నిలవడానికి రైతు భీమా అమలు చేస్తుంటే కాంగ్రెస్ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఈ రోజు కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 40లక్షల ఎకరాలకు సాగునీరు అందించి, 24గంటల కరెంట్‌తో మరో 60లక్షల ఎకరాలకు నీటి కొరతను తీర్చి రైతు పండించిన ప్రతి గింజను కేంద్రం కొన్నా, కొనకున్నా కొనుగోలుచేసి వారం రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు వేస్తున్న ఘనత కెసిఆర్ సర్కారుదేనని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేదరవేని శారద, సర్పంచ్ పల్లె ప్రతిమ, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఎంపిటిసి ధర్మల రాజసంపత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణా రెడ్డి తదితరులున్నారు.

## గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయా టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్షను చేపట్టారు. నిరసన దీక్షకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యను అధిక ప్రాధాన్యం ఇస్తూ అధిక సంఖ్యలో సంక్షేమ గురుకుల విద్యా సంస్థలను ఏర్పాటు చేసిందని, ఆరేళ్లు గడిచినా స్వంత భవనాలు నిర్మించలేదని, ఉపాధ్యాయులను తగినంత మందిని నియమించలేదని, ఉన్నత ఉపాధ్యాయులపై పని భారం పడుతుందని అన్నారు. గత ఐదేళ్లుగా గురుకుల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు కూడా నిర్వహించలేదని, ఫలితంగా చాలా గురుకులాల్లో రెగ్యూలర్ స్టాఫ్ నియమించబడలేదని, విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచుతామని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో తెలిపినప్పటికీ నేటి వరకు సంబంధిత ఉత్తర్వులు జారీ చేయలేదని అన్నారు. నిరసన దీక్ష అనంతరం డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని ర్యాలీగా వెళ్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు అందజేశారు. నిరసన దీక్షలో వివిధ సొసైటీలకు సంబంధించిన సోషల్ వెల్ఫేర్, మైనారిటీత వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, గురుకుల ఉపాధ్యాయులు ఎం.రమేష్, బి.గోపి, ఎం.రాజ్‌నారాయణ, ఆర్.అనూష, రహీం, ఎంకె.రాజు, పి.సుచరిత,ఆర్.శ్రీనివాస్ తదితరు లున్నారు.

## పార్టీని బ్రతికించి కెసిఆర్‌ను మళ్లీ సిఎంగా చూడాలన్నదే ఆకాంక్ష

**- మా అయిదుగురిలో ఎవరికి టిక్కెట్ ఇచ్చిన గెలిచి తీరుతాం**
**- కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి వెల్లడి**



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీని బ్రతికించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను మరోసారి చూడాలనేదే పార్టీ శ్రేణుల ఆకాంక్షని కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరుస నిలిపిందని ఆయన తెలిపారు. దేశంలోనే రైతాంగ సమస్యలను ప్రధాన ఏజెండా తీసుకొని జాతీయ స్థాయిలో కూడా రైతులను ఉద్యమింపజేయాలని, రైతు సంక్షేమమే తన ధ్యేయంగా పార్టీని విస్తరింపజేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు, పేదల వారికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని మనోహర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసే అభివృద్ధి పనుల పట్ల రామగుండం నియోజక వర్గంలోని ప్రజలు, పార్టీ శ్రేణులందరూ కూడా సంతృప్తిగానే ఉన్నారని ఆయన తెలిపారు. అయితే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేస్తున్న అవినీతి, అక్రమాల పట్ల ప్రజలు అసంహించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరిట అనేక మంది యువకుల వద్ద డబ్బులు వసూలు చేసి పార్టీకి కలకం తెచ్చారని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో మూడు పర్యాయాలు తాను అధ్యక్షునిగా గెలిచానని, ఇందులో ఆయన ప్రతీ సారి అధ్యక్షునిగా ఉన్న తనపై వేరే అభ్యర్థిని పోటీలో దింపి ఓటమి పాలయ్యాడని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా తనపై ఒక అభ్యర్థిని నిలిపి మూడవ స్థానంలో ఫలితం పొందారని ఆయన పేర్కొన్నారు. కన్నాల, రాణాపూర్ గ్రామాలకు నాలుగు పర్యాయాలు సర్పంచ్‌గా చేసిన తనను, మూడు పర్యాయాలుగా కేశోరాం ఫ్యాక్టరీకి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షునిగా గెలిచిన తనను ఏనాడు సహకరించలేదని, అయినప్పటికీ తనకు వ్యతిరేకంగా అభ్యర్థిని పెట్టి స్వయంగా ఎమ్మెల్యే ప్రచారం చేసినప్పటికీ తనను కార్మికులు గెలిపించారని ఆయన గుర్తు చేశారు. అయితే గతంలో ఒకసారి తాను ఓటమి పాలు అయినట్లు తెలిపారు. ఏది ఏమైనా రామగుండం నియోజక వర్గం నుంచి పార్టీ శ్రేయోభిలాషులు, ప్రజల కోరిక మేరకు తనకు కూడా ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, రామగుండం తొలి మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ ఆశిస్తున్న విధంగానే తాను కూడా ఎమ్మెల్యే టికెట్‌కు ఆశిస్తున్నానని తెలిపారు. ఈ నలుగురితోపాటు ప్రజా ఆశీర్వాద యాత్రలో తాను పాల్గొంటున్నట్లు తెలిపారు. పార్టీ ఎమ్మెల్యే కావాలనే కోరిక కంటే ఎక్కువ కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నదే తమ బలమైన ఆకాంక్షని తెలిపారు. కోరుకంటి చందర్ అవినీతి, అక్రమాలతో ప్రజలకు దూరమయ్యాడని, అందుకే తనను వ్యతిరేకిస్తూ పార్టీ శ్రేణుల్లో తాము ఉన్నామని తెలుపడానికే ఈ యాత్ర చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కేశోరాం సిమెంట్ కర్మాగారం ప్రధాన కార్యదర్శి ఎండి.ఫయాజ్, ఎండి.యూసుఫ్, ఎండి.ఖలీద్, రాణాపూర్ సర్పంచ్ కాదాసి తిరుపతి, ఖాధీర్ తదితరులు పాల్గొన్నారు.




## నిరుపయోగంగా పౌర పఠన మందిరం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో సుమారు లక్షా యాభై వేల రూపాయల నిధులతో పౌర పఠన మరింద హడావుడిగా ఏర్పాటు చేసి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సమయంలో ప్రారంభించారు. కొత్తలో కొద్ది రోజులు రోజూ తీసినా ఈ మధ్య కాలంలో సరిగా తీయడం లేదని వార్డు మెంబర్ పల్లె సత్యం అధికారుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సమయ పట్టిక ఏర్పాటు చేసి, ఆ సమయం ప్రకారం పౌరులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

## మాన మనుగడకు మొక్కలు ప్రాణాధారం

**- మున్సిపల్ చైర్ పర్సన్‌డాక్టర్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలో 9వ విడత హరితహారంలో భాగంగా 3వ వార్డు నందు కౌన్సెలర్ లైశెట్టి బిక్షపతి ఆధ్వర్యంలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి వార్డు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లు ఎంతో దోహద పడుతాయని, పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో హరితహారంలో భాగంగా ప్రతి వార్డులో ఇంటింటికి పూల, పండ్ల మొక్కలు అందజేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సెలర్ లైశెట్టి బిక్షపతి, వార్డు ప్రజలు, లయన్స్ క్లబ్ మెంబర్స్ ఇమాం అలీ, అతీక్ తదితరులున్నారు.

## గోరింటాకుతో అనారోగ్యం భారీన పడకుండా ఉండొచ్చు

**- కాంగ్రెస్‌నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్**



గోదావరిఖని, ప్రభాతవార్త.
గోరింటాకుతో అనారోగ్యం భారీన పడకుండా ఉండవచ్చుని, దీనిని ఆయుర్వేదం కూడా తెలియజేస్తుందని కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు గోరింటాకు పండుగ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మహిళతో పాల్గొని గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక ఆట పాటలతో వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఆషాడ మాసంలో గోరింటాకు ప్రత్యేకతను ఈ సందర్భంగా ఆమె వివరించారు.

# గ్రామీణ పేదింటి బిడ్డ కల సహకారం అయ్యేనా...

**గంగాధర ప్రభాతవార్త:**



గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన వేల్పుల నవ్యచిన్ననాటి నుండి పైలట్ కావాలన్న కోరిక మొదలు మండలంలోని ప్రభుత్వ, మోడల్ స్కూల్‌లో విద్యనభ్యసించింది. తనకు చిన్నప్పటి నుండి పైలట్ కావలని ఒక డ్రీం. దానికి సంబందించిన పరీక్షలన్ని రాసి, రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్‌కు సెలెక్టు అయింది. ప్రస్తుతం పైలెట్ కోర్సు అభ్యసిస్తుంది. సంవత్సరం క్రితం మూడు లక్షలు బ్యాంకులో లోను తీసుకుని కోర్సు లో జాయిన్ అయింది. ఫ్లైయింగ్ క్లాసెస్ కొరకు స్కాలర్‌షిప్ పరీక్షలన్ని రాసి 36 లక్షలు ప్రభుత్వం తరుపున స్కాలర్‌షిప్ పొందుతున్నాననితెలిపింది. గ్రౌండ్ శిక్షణ మాత్రం విద్యార్థి భరించుకోవల్సి వస్తుందని అంతంత మాత్రంగా ఉన్న కుటుంబ ఆర్థిక పరిస్థితి వలన కోర్సు ను మద్యలోనే ఆపివేసే పరిస్థితి వచ్చిందని దాతలు ముందుకు వస్తే పైలెట్ ఆవుతానని దీమా వ్యక్తం చేస్తుంది. గ్రౌండ్ కోర్సు పూర్తి చేయడానికి ఇంకా మూడు లక్షలు రూపాయలు అవసరం ఉందని తెలిపారు. ఒకపేదింటిఅమ్మాయి పై చదువులకోసం తలా ఓ చెయ్యి వేసి ఆమెను పైలట్ ను చేద్దాం అంటూ సోషల్ మీడియాలో చదువు చెప్పిన గురువులు, స్నేహితులు కోరుతున్నారు. సహకరించేదాతలు 800881 6766కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా చేయాలని తెలిపారు. అందరి తరుపున చెక్కును అందిస్తానని మోడల్ స్కూల్ అద్యాపకుడు నాగరాజు మీడియాతో తెలిపారు. పదివేల కంటే ఎక్కువ మొత్తం సహాయం చేయాలనుకునేవారు నేరుగా కళాశాల/ఆ అమ్మాయి పేరుమీద చెక్కును అందజేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికారులు దాతలు ముందుకొచ్చి పేదింటి బిడ్డ కల సాకారం ఆవుతుందో వేచి చుద్దాం....

# మృతుని కుటుంబాన్ని సందర్శించిన మానవ హక్కుల వేదిక బృందం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



ఇసుక క్వారీలో మృతిచెందిన మండలంలోని చిన్నరాతుపల్లి గ్రామానికి చెందిన బండి కొమురయ్య కుటుంబాన్ని మానవ హక్కుల వేదిక బృందం సోమవారం పరిమర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో కిష్టంపేట గ్రామ పరిసర ప్రాంతంలో నిబంధనలను తుంగల్లో తొక్కి విరుద్ధంగా ఇష్టరాజ్యంగా ఇసుక మాఫియాను నడిపిస్తున్న ప్రభుత్వ మొండి వైఖరి వల్ల ఒక నిరుపేద సంచార జాతికి చెందిన కుటుంబం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడు తోందని ఈ కుటుంబం పై ప్రభుత్వం చర్యలు తీసుకొని మృతుడికి భూమి, 20 లక్షల ఎక్స్‌ షియా, ఇసుక క్వారీలో మృతి చెందిన కుటుంబ పై ఇప్పటికీ ఏ అధికారి కుటుంబ పరిస్థితులను చూడకుండా వారి పిల్లలకు వైద్యం, విద్యను, వారి వాడల్లో మౌళిక వసతులను కల్పించుటలలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్న ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. బతుకుదెరువుపై ఆ గ్రామానికి వెళ్లిన మానవ హక్కుల వేదిక బృందం స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం టిఎస్‌ఎండిసి అనుమతి తప్పనిసరి అవసరమని, ఇసుకరీచులకు కమిటీ ఉంటుందని దాన్ని చైర్మన్ గా జిల్లా కలెక్టర్లకు ఇన్చార్జి ఉంటుందని, మైనింతగ్ డిపార్మెంటు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నదని ఎన్‌జిటి ఆదేశాలను ధిక్కరించి ఇసుక మాఫియా నడుస్తున్నదని దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి వారికి వారి కుటుంబానికి తగిన సాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మానవ హక్కుల వేదిక సంఘం సభ్యులు, ఆత్రం భజరంగరావు రాష్ట్ర అధ్యక్షులు మార్వాడి సుదర్శన్ దళిత లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షులు సల్వాల రమేష్, మానవ హక్కుల వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీ అజయ్, న్యాయవాది సేవ్ మానేర్ రజింత్, కరీంనగర్ జిల్లా సెక్రటరీ కార్యకర్తలు సుగుణక్క, సుజిత్‌ఖాన్, వెంకటేష్, జ్ఞానేశ్వర్, ప్రతిభ ా తదితరలు పాల్గొన్నారు.

# ధూళికట్ట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్రన్ని సందర్శించిన కేంద్ర బృందం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డాక్టర్ ఈశ్వర్ మసాల డాక్టర్ సుబ్రహ్మణ్యం కేంద్ర బృందం టీం సోమవారం ధూళికట్ట హెల్త్ వెల్నెస్ సెంటర్ను సందర్శించారు. హెల్త్ వెల్నెస్ సెంటర్లు అందుతున్న వైద్యం ఆస్పత్రి రికార్డులు ఆస్పత్రి ఆవరణంలో పచ్చదనం పరిశుభ్రతం తో పాటు రోగులకు అందిస్తున్న మందులపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో రోగులకు అందుతున్నాయా మలేరియా ఫైలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు కల్పిస్తున్న అవగాహనపై జాగ్రత్తలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాయకల్ప కార్యక్రమంలో అవార్డు అందినందుకు కేంద్ర బృందం పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పిల్లలకు అందుతున్న పోషఖ ఆహారాలపై అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి రమాబాయి, జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి అనిల్, ఎలిగేడు వైద్యాధికారి నిస్సి క్రిష్ణా, డాక్టర్ శ్రావణి, ఎన్హ్చ్ఓ విజయేందర్‌రెడ్డి, డిపిఓ రాజేందర్, డాక్టర్ కేశవరెడ్డి, డిపిఎమ్ఓ ప్రకాష్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజశ్వరి, ఎఎన్ఎం దేవేంద్రతో పాటు ఆశలు పాల్గొన్నారు.

# న్యాయమైన సమ్మె పట్ల వివక్షత తగదు

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు డిమాండ్

**మిర్యాలగూడ రూరల్, జూలై 17 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికుల సమ్మెను పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు రెముడాల పరుశురాములు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు, పంపు అపరేటర్లు, కారోబార్లు, ఎలక్ట్రిషియన్, బిల్‌కలెక్టర్లు వంటి గ్రామపంచాయతీ సిబ్బంది కరోనా వంటి పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, జెఎసిని చర్చలకు అహ్వానించి సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు ఏసుబాబు, బొల్లంపల్లి పాపారావు, జిల్లా నాయకులు అచ్చాలు, శివకుమార్, కొత్త రాజకుమార్‌తో పాటు మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్యముదిరాజ్, గంజి బిక్షం, శివ, అనూక్, దైద నాగయ్య, సైదులు, బుచ్చయ్య, వీరస్వామి, లక్ష్మయ్య, సరస్వతి, శ్రీఉ, మట్టయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## సమస్యల నిలయంగా సంక్షేమ హస్టళ్లు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని సంక్షేమ హస్టల్‌ని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ సందర్శించి విద్యార్థు లతో మాట్లాడి వారి సమస్యలు తె ల్సు కున్నారు. అనం తరం వారు మాట్లా డుతూ సంక్షెమ హస్టల్ సమస్య లను నిలయంగా మారాయని పెరిగిన ధరలకు, అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని ఖాళీగా ఉన్న వాచ్‌మెన్ కమాటి పోస్టును భర్తీ చేయాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హస్టళ్లను పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే మెస్ చార్జీలు పెంచాలని హస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వాలని హస్టల్ సమస్యలు పరిష్కారించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు మచ్చ క్రాంతి, వంశీ తదితరులు పాల్గోన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో జిపి కార్మికులకు చీరల పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**



బీజేపీ జాతీయ కార్యదర్శి పోలసాని మురళీధర్‌రావు జన్మదిన వేడుకలను బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని గడ్డం నాగరాజు నివాసంలో మురళీధర్‌రావు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మానకొండూర్ జిపి కార్మికులకు చీరలు, డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు తాళ్లప్లి శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకుడు అప్పని తిరుపతి, శివారెడ్డి, మాహేందర్‌రెడ్డి, బలరాం, లక్ష్మణచారి, కత్తి ప్రభాకర్‌గౌడ్, భాషబోయిన ప్రదీప్‌యాదవ్, సాగర్, సంపత్, నరేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మోదుంపల్లి గణేష్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూర్ టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మానకొండూర్ మండల మోదుంపల్లి గణేష్ (నవతెలంగాణ)ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఓహోటల్లో మానకొండూర్ నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్య దర్శిగా దామర సతీష్(సూర్య), ఉపాధ్యక్షుడిగా బొమ్మిడి విజయ్‌కుమార్(మనం), కోశాధికారిగా ఒరుగంటి సంపత్(నవతెలంగాణ), సంయుక్త కార్యదర్శింగా బూర్ల వెంకటేష్(ప్రజాసాక్షి), కార్యవర్గ సభ్యులుగా కొరిమి సంతోష్, ఎల్కపల్లి సుధీర్, జంగ కొమురయ్య, బోడ వినోద్, గొట్టే అర్జున్, పి.సంపత్‌రెడ్డి, కన్నీబోయిన రఘుకుమార్, కొంపెల్లి శాంతికుమార్, ఆంజనేయులును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కొమ్మెర తిరుపతిరెడ్డి, బండోజు శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

# అబద్ధాలతో బిఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదు





- రైతులు అసత్య ప్రచారాలను నమ్మవద్దు...
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌ను మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి సబ్ స్టేషన్‌లోని లాగ్ బుక్కులను పరిశీలించి 24 గంటల విద్యుత్ ఎప్పటి నుండి వస్తుందో అని తెలుసుకోవడం రిగింది. ఈ మేరకు రేవంత్‌రెడ్డి అమెరికాలో కరెంటుపై మాట్లాడినప్పటి నుండే తెలంగాణ ప్రభుత్వం బయపడి ప్రజలు అసహ్యించుకుంటారని 24 గంటల కరెంటును గత నాలుగు రోజులుగా ఇస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులను అడిగితే ఇప్పటి వరకు 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిందే లేదని, అన్నీ అబద్ధాలే అని రైతులు చెప్పారన్నారు. గత నాలుగు నెలలు నుండి లాగ్ బుక్ పరిశీలన చేస్తే రైతులకు ఇస్తున్న కరెంటు ఏడు గంటలు దాటలేదని తెలిపారు. 24 గంటలపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలు తగలబెట్టడం బిఆర్ఎస్ నాయకుల నైతికతకు వదిలేస్తున్నామని అన్నారు. తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ మంత్రి కేటిఆర్ 24 గంటల కరెంటు ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను వక్రీకరిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు. రైతుల మనోభావాలతో గద్దెనెక్కాలని చూస్తున్న బిఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జలగం ప్రవీణ్, నర్సింగం గౌడ్, లింగాలభూపతి, మచ్చ శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీకాంత్, ఆరెపల్లి బాలు, గుగ్గిళ్ల భరత్, ఎడ్ల తిరుపతి, కంపెల్లి శ్యామ్, చిలుక శ్రీనివాస్, యండీ సలీం, ఖురేషి మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి...

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చాలామంది పేద ప్రజల ప్రాణాలను కాపాడుకుంటున్నారని తెలిపారు. ఈ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కర్నే బాలయ్య, ఏసిరెడ్డి రాంరెడ్డి, మోతె మహేష్ యాదవ్, ఎల్లయ్య, దేవేందర్, మల్లేశం, రాంగారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సర్పంచ్ తర్రె ప్రభలత

రుద్రంగి, ప్రభాతవార్త :
వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ తర్రె ప్రభలత అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా క్లోరినేషన్‌పై ఇంటింటా తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తర్రె ప్రభలత మాట్లాడుతూ నీటిని కుండీల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచితే దోమ పెరిగే అవకాశం ఉంటుందని వాటిని సమూలంగా నాశనం చేయడానికి మురికివాడల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన కుండీల్లో కిరోసిన్ పోయాలని తెలిపారు. దోమలతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యాలాంటి జ్వరాలు వస్తాయన్నారు. ఇండ్ల ముందు నిరుపయోగంగా ఉన్న నీటి కుంటలను



మూసివేయాలని, నిల్వ ఉంచిన నీటిని యజమానులతో పారబోయించారు. మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఇందూరి మధుకు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ పెయింటింగ్ చిత్ర కళాకారుల సంక్షేమ సమితి రాష్ట్ర కోశాధికారిగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన ఇందూరి మధును ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మధును చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లా డుతూ కళాకారుల సంక్షేమానికి మధు అంకితభావంతో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి వెంకన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆది శ్రీనివాస్


వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు జీవితాల్లో వెలుగులు నిండాలని అమ్మవారిని వేడుకున్నారు. వారివెంట నాయకులు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కనికరపు రాకేష్, దూలం భూమేష్‌గౌడ్, కోలకాని రాజు, గరిపెల్లి శివప్రసాద్, పులి మల్లేశంగౌడ్, ఆలయ కమిటీ నాయకుడు గొడిసెల శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడం జరిగింది. మండల కేంద్రానికి చెందిన ఓ లబ్ధిదారుడు తన పని నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లడం, అక్కడ నివాసం ఉండడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కు ఆ వ్యక్తికి అందించాలనే ఉద్దేశ్యంతో నేరుగా ఆ వ్యక్తి ఉండే స్థలానికి వెళ్లి తంగళపల్లి టౌన్ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో చెక్కును అందించారు. లబ్ధిదారుడు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడగల రాజు, బిఆర్ఎస్ నాయకులు మహేందర్, అనిల్‌గౌడ్, రమేష్, అరవింద్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం నిర్వహించిన గోలి మోహన్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :
వేములవాడ పట్టణంలోని ఉజ్జయిని మహంకాళి బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి మోహన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకుంటూ అమ్మవారికి బోనం సమర్పించే ఆనవాయితీలో భాగంగా పట్టణంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి రైతన్నలకు సహకరిస్తూ సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ భక్తుల సౌకర్యార్థం గోలి మోహన్ అన్నదాన కార్యక్రమానికిక బియ్యాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా అన్నదానానికి సహకరించిన గోలి మోహన్‌కు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :
తంగళపల్లి మండల యాదవ సంఘం నూతన కార్యవర్గానికి శుభోదయం విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతియాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, కోశాధికారి గోగు శ్రీనివాస్ యాదవ్, ముఖ్య సలహాదారులు ఆరుకుటి మహేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.



# తాగునీటికి తల్లడిల్లుతున్న మంథని డివిజన్ ప్రజలు

## - నాలుగురోజుల నుండి నిలిచి పోయిన మిషన్‌భగీరథ నీటి సరఫరా

మంథని - ప్రభాతవార్త

మిషన్‌భగీరథ మంచినీటి సరఫరా గత నాలుగురోజుల నుండి నిలిపివేయటంతో మంథని డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రామగుండం మండలం మూర్‌మూర్ గ్రామం నుండి సరఫరా అయ్యే మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో నిత్యం ఏదో ఒక మరమ్మత్తు పనులు జరుగు తుండటంతో మంచినీటి సరఫరాను నిలిపివేస్తున్నారు. దీనితో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోకి మంచినీటి సరఫరాను నిలిపివేయటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజుల నుండి మంచినీటి సరఫరాను నిలిపివేసిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపో వటంతో గ్రామాల్లోని ప్రజలు వ్యవసాయ బావుల వద్దనుండి బోర్ల వద్ద నుండి మంచినీటిని తీసుకెళ్ళాల్సి వస్తుంది. నాలుగు రోజుల నుండి మంథని పట్టణంలో మంచినీటి సరఫరా లేకపోవటంతో పట్టణంలోని ప్రధానంగా ఎరుకల గూడెం, పోచమ్మవాడ, శ్రీపాదకాలని, కూచ్‌రాజ్‌పల్లి, ముత్యాలమ్మగూడెం. అంబేడ్కర్ నగర్, గంగాపురి, బోయినిపేట, గొల్లగూడెం, శ్రీరాంనగర్, పాతబస్టాండ్ ఏరియా, దొంతులవాడ తదితర ప్రాంతాల ప్రజలు మంచినీటికి అనేక పాట్లు పడాల్సి వస్తుంది. మున్సిపల్ మంచినీటి సరఫరానునిలిపి వేస్తున్నట్లు ప్రకటనలు చేశారుగా దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవటంతో మున్సిపల్ ప్రజలు మంచినీటికోసం అనేక ఇక్కట్లు పడాల్సి వస్తుంది. మంథని పట్టణానికి మిషన్‌భగీరథ నీరు పైపులైన్ల ద్వార రామగుండం మండలం మూర్‌మూర్ గ్రామం శివారు నుండి రావల్సి ఉంటుంది దాదాపు 30-40 కిలోమీటర్ల దూరం ఉండటంతో ప్రతినెలకు రెండు మూడు సార్లు రిపేర్లు వస్తున్నాయని



దీనిపైన సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోకపోవటంతో మరమ్మత్తులు వచ్చినప్పుడల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిషన్‌భగీరత రాకముందు గ్రామాల్లో మంచినీటి సరఫరాకు ఉపయోగించే ట్యాంకులు, పైపులైన్లు, మోటర్లను గ్రామాలతో పాటు మున్సిపల్‌లో కూడ నిర్వీర్యం కావటంతో అందరు మిషన్‌భగీరథ పైపులైన్లపైన ఆధారపడాల్సి వస్తుంది. ప్రత్యామ్నాయంగా పాత పద్దతిని కొన సాగించే విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలు చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితులు ఏర్పడవు, ఇప్పటికైన మిషన్‌భగీరథ అధికారులు వెంటనే మరమ్మత్తు పూర్తిచేసి డివిజన్ ప్రజలకు తాగునీటి సరఫరాను పునరుద్దరించేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ మండలాల బాద్యుల నియామాకం

## రైతు సమస్యలపై సమిష్టిగా ఉద్యమించాలి

మంథని - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లాలో రైతు సమస్యల పరిష్కారం కోసం నూతనంగా నియమించబడ్డ మండలాల అధ్యక్షులు రైతులతో కలిసి ప్రభుత్వంపైన పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ మండలాల కిసాన్‌సెల్ అధ్యక్షులను ఏఐసిసికార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు మక్కాన్‌సింగ్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు నియమించటం జరిగిందని ఆయన తెలిపారు. వీరిలో ఓదెల మండల కిసాన్‌సెల్ అధ్యక్షునిగా అల్ల సుమన్‌రెడ్డి, సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా పన్నాల రాములు, జూలపల్లి మండల అధ్యక్షునిగా సిరికొండ కొమురయ్య, ఎలిగేడు మండల అధ్యక్షునిగా గోపు లక్ష్మారెడ్డి, ధర్మారం మండల అధ్యక్షునిగా బద్దం నర్సింహారెడ్డి, పాలకుర్తి మండల అధ్యక్షునిగా నర్ర సత్తయ్య, ముత్తారం మండల అధ్యక్షునిగా గాదం శ్రీనివాస్, అంతర్గాం మండల అధ్యక్షునిగా ఎం. తిరుపతి, పెద్దపల్లి టౌన్ అధ్యక్షునిగా నక్కెట్ల కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షునిగా బొల్లాల సంతోష్‌లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కిసాన్‌సెల్ అధ్యక్షులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వీరంతా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కీలకభూమికను పోషించాలని రైతులందరిని సమీకరించాలన్నారు. జిల్లాలో మిగిలిన కొన్ని మండలాల అధ్యక్షులను త్వరలోనే నియమించటం జరుగుతుందని ఆయన తెలిపారు.



# నిరుపేదల ఇండ్లకు ఉచితంగా పట్టాలు పంపిణీ చేయాలి

## - గుంజపడుగులో బిజెపి నాయకుల రాస్తారోకో

మంథని రూరల్ - ప్రభాతవార్త

గ్రామాల్లోని నిరుపేదలు ఉంటున్న ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం విడుదల చేసిన జివో 58,59ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు సోమవారం మండలంలోని గుంజపడుగులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను దోచుకోవటమే ధ్యేయంగా పనిచేస్తుందని దీనిలో భాగంగా ప్రజలపైన వివిధ రకాల పన్నుల బారం మోపుతున్నారన్నారు. గ్రామాల్లో పేదలు అనేక సంవత్సరాల నుండి గ్రామకంఠం, సీలింగ్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని వీరిపైన కొరడా విదిలించే విధంగా జీవో 58, 59 తీసుకవచ్చి 124 గజాలు ఉంటే ఉచితంగా పట్టాలు ఇస్తామని అంతకన్నా ఎక్కువ ఉంటే లక్షల్లో డబ్బులు ప్రభుత్వానికి చెల్లించాలని లేని పక్షంలో ఖాళీస్థలాలను ప్రభుత్వం జప్తు చేస్తుందని ప్రభుత్వం పేదలను బెదిరిస్తుందన్నారు. ఈ జీవో ద్వార ఒక్కొక్క ఇంటినుండి లక్ష నుండి పదిలక్షల వరకు వసూలు చేస్తున్నారని దీనికోసం జిల్లా కలెక్టర్ ద్వార రెవెన్యూ అధికారులు నోటీసులు ఇస్తున్నారని కట్టని వారి ఇండ్లపైకి జెసిబిలు తీసుకవస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జివో 58,59 వెంటనే రద్దు చేయాలని ఏలాంటి షరతులు లేకుండా పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



రెక్కాడితే గాని డొక్కాడని పేదలు ఏవిధంగా లక్షల్లో డబ్బులు చెల్లించి పట్టాలు చేసుకుంటారని వారు ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం పేదల రక్తాన్ని పీలుస్తూ నిజాంను తలపిస్తున్నాడని వెంటనే పేదలకు ఇచ్చిన నోటీసులను వాపస్ తీసుకోవాలని లేని పక్షంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి నాయకత్వంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, మంథని పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బూడిద రాజు, నాయకులు ఆరె ఓదెలు, చాంద్‌పాషా, బూడిద మల్లేశ్, ఎడ్ల సాగర్, ఎలుక సదానందం, తాడూరి రవి, కలువ శంకర్, గుమ్మడి మల్లయ్య, నల్లి శ్రీనివాస్, ఎరుకల సుమన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మంథని - ప్రభాతవార్త



వర్షాకాలం రావటంతో మున్సిపల్ ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్‌వ్యాధులతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని పలువార్డుల్లో ఆమె పర్యటించారు. కూరగాయల మార్కెట్‌లో దుకాణాల వారు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా సమీకృత బాలుర వసతీగృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ వికె రవితో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కోరుకంటి రాజేశ్వర్ రావు అన్నారు. మండలంలోని శాలపల్లి గ్రామంలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునాచ్చారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు తార శంకరయ్య, ఉప సర్పంచ్ గంగారెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, మాజీ ఎంపీపీ కాశెట్టి సత్తయ్య, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షకీల్, కో అప్షన్ సభ్యులు రహీం, డైరెక్టర్ మడిగల తిరుపతి, ఉప సర్పంచ్‌లు నాగుల రాజశేఖర్ గౌడ్, తోట్ల కుమార్, ఎలుకటూరి రవి, నాయకులు కాశెట్టి మల్లారెడ్డి, మహేష్, కాశెట్టి వీరేశం, ఇరుగురాల అజేయ్, పన్నాటి గంగాధర్, రౌట్ల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రాధన్యత

### ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి వాఖ్యలకు నిరసనగా తీర్మాణం

పెగడపల్లి - ప్రభాతవార్త :

రైతుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధన్యత ఇస్తుందని జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు అన్నారు. మండలంలోని రైతు వేదికలో సోమవారం రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి వాఖ్యలకు నిరసనగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. 60 సంవత్సరాలు పాలించిన ప్రభుత్వాలు రైతులను ఆదుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, మార్కెట్ కమిటి చైర్మన్ లోక నిర్మల, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, నందగిరి సింగల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, మండల ఆర్యజయిరి కమిటి అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు తోట మోహన్ రెడ్డి, ఉమ్మెంతల భాస్కర్ రెడ్డి, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, మేరుగు శ్రీనివాస్, కోరుకంటి రాజేశ్వర్ రావు, మాదారపు కర్నాకర్ రావు, కాశెట్టి సత్తయ్య, గండ్ర ప్రవీణ్ రావు, విజయ్ యాదవ్, లోకేష్ యాదవ్, నాగుల రాజశేఖర్ గౌడ్, బోగ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు బిక్షాటన

తుర్క_పల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో గత 8 రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు, పర్మినెంట్ చెయ్యాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెకు సోమవారం బిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. ప్రతినిత్యం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్న పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, కార్యదర్శి భూషి శేఖర్, కోశాధికారి తోటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు పలుగుల్ల ప్రశాంతి, భువనేశ్వరి,



పోచమ్మ, ఆశీర్వాదం, చింటూ, వరలక్ష్మి, మహేష్, యాదయ్య, పుష్ప, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.1లక్ష విరాళం అందజేసిన గట్టు తేజస్వి నిఖిల్

తుర్క_పల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.లక్ష విరాళాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్ సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాఘవేందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో దొంగతనాలను అరికట్టడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ఎస్ఐ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ హరినాయక్, ఉపసర్పంచ్ సీతరాజు, బారాస సీనియర్ నాయకులు సీత నారాయణ, పనగట్ల రాజనర్స య్య, పులి బాలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, లక్ష్మీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# రైతు వ్యతిరేక విధానాలపై అవగాహన

నార్క_ట్‌పల్లి, జులై 17 ప్రభాతవార్త

కా ంగ్రెస్ పార్టీ, భారతీయ జతా పార్టీలు అవలంబిస్తున్న రైతువ్యతిరేక విధానాల మీద మండల రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ఐటీ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం నార్కట్‌పల్లి పట్టణంలోని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు రైతు బంధు సమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి అన్ని గ్రామాల సర ్పంచ్‌లు,ఎంపిటిసిలు,రైతుబంధు సమితి అధ్యక్షులు,గ్రామాల్లో ఉన్న రైతులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు

# చట్టాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

నార్క_ట్‌పల్లి, జులై 17 ప్రభాతవార్త



భావిభారత పౌరులుగా చట్టాలను గౌరవించి వాటిపట్ల మన తోటి వారికి కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిద అని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు అన్నారు.సోమవారం మండలంలోని రేణుకా ఎల్లమ్మగార్డెన్స్‌లో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసుకుని వివిధ రంగాలలో స్థిరపడబోతున్న విద్యార్థులంతా సమాజానికి మార్గదర్శకులు కావాలని, తమ తోటివారికి అందరికీ సామాజిక బాధ్యతలపట్ల, చట్టాలపట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆచరించాలని, వాటివల్ల కొంతమంతి బాగుపడినా సామాజిక విలువలు కాపాడబడతాయని ఆయన అన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలి

నార్క_ట్‌పల్లి, జులై 17 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కేవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్టా నగేష్ అన్నారు.తమకు డిమాండ్లను తర్చాలంటూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు.నూటికి తొంబైశాతం మంది పేదలు దళితులు ఉన్న గ్రామపంచాయితీ సిబ్బంది అంటే కేసీఆర్‌కు చిన్న చూపు ఎందుకు అని ఆయన ప్రశ ్నించారు.ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను తీర్చాలని , కార్మికులకు కెవిపిఎస్ అండగా ఉంటుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటి చిన్ననాటి స్నేహితునికి మిత్రుల సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో 1998-99 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన ఊట్కూరు సత్యనారాయణ ఆకస్మికంగా మరణించగా సోమవారం వారి కుటుంబాన్ని తోటి చిన్ననాటి స్నేహితులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. సత్యనారాయణ పాఠశాల స్థాయి తోటి స్నేహితులు అందరూ కలిసి రూ.50వేలను జమ చేసి బాధిత కుటుంబానికి అందజేశారు. సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. స్యతనారాయణ కుటుంబానికి తోటి స్నేహితులు అందించిన మనోధైర్యం, సాయం పట్ల గ్రామంలోని, మండలంలోని అన్ని పార్టీల నాయకులు, జర్నలిస్టులు, యువకుల, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి, ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

# రఘునాధపురంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:



మండలం రఘునాధపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆవరణలో పెద్దల జ్ఞాపకార్థంగా ఆలేరు వాస్తవ్యులు సముద్రాల కుమార్ ధర్మపత్ని రాములమ్మలు వారి తల్లిదండ్రులు తండ్రి వీరయ్య, తల్లి వీరమ్మ, అన్నమ్మల జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాధపురం ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందించారు. మొదటగా శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దాత సముద్రాల కుమర్ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా పెండెం జగదీశ్వర్ 5వ వర్ధంతి

మోత్కూ_రు ప్రభాతవార్త:



సోమవారం దివంగత బాలసాహితీ వేత్త, కవి పెండెం జగదీశ్వర్ 5వ వర్ధంతి సందర్భంగా ప్రజాభారతి అధ్యక్ష, కార్యదర్శులు అరవిందరాయుడు, గుమిడెల్లి వెంకన్న, కోశాధికారి జి.వెంకటేశ్వర్లు, సాంస్కృతిక కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు ప్రధానోపాధ్యాయులు ఇండ్ల రాంప్రసాద్ తదితరులు పెండెం జగదీశ్వర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

# జీపీ కార్మికుల సమ్మెకు సీపీఐ సంఘీభావం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గత 12 రోజులుగా ఎంపీడీఓ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు మద్దతుగా భారత కమ్యూనిస్టు పార్టీ సంఘీభావం తెలుపుతూ సిపిఐ ప్రతినిధి బృందం వెళ్లడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె న్యాయమైందని, వారి యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మున్సి పల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి రామాలయంలో అన్నదాన కార్యక్రమం

తుర్క_పల్లి ప్రభాతవార్త:



శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి అమావాస్యన జరుగు అన్నదాన కార్యక్రమానికి జగదేవపూర్ వాస్తవ్యుడు పోతుగంటి సావిత్రమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పోతుగంటి అమర్నాథ్ 25 కిలోల బియ్యం, హనుమాండ్ల పద్మ డబ్బుల రూపకంగా రూ.1020, ఎల్లోజు ఆగాచారి రూ.2001 దేవాలయ అన్నదాన కమిటీకి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ట్రాన్స్కో జెన్కో ఎండీ ప్రభాకర్‌రావు






**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో జెన్కో ఎండీ ప్రభాకర్‌రావు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం చైర్మన్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 24 గంటల కరెంటుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ప్రభాకర్‌రావు స్పష్టత ఇవ్వలేదు. కరెంటు ఎన్ని గంటలు అనేది ముఖ్యం కాదు, పంటలు ఎండినట్లు మా దృష్టికి లేదు, రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం. కరెంటు విషయంలో పొలిటికల్‌కి సంబంధం లేదన్నారు. కరెంటుపై ఇంత వరకు ఎటువంటి సమస్య లేదన్నారు. ఒకప్పుడు కరెంటు పోతే వార్త, ఇప్పుడు కరెంటు ఉంటే వార్త అనే డైలాగ్ కొట్టిన సిఎండి ఇటీవల కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక సబ్‌స్టేషన్‌లో డైరెక్ట్ రికార్డ్స్ చూపించి 24 గంటల కరెంటు రావడం లేదని చూపించిన దానిపై సమాధానం ఇవ్వకుండా మధ్యలోనే వెళ్లిపోయారు.

# నిబంధనలు పాటించనీ వాహనదారులపై కేసులు నమోదు

- మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తాం
- మద్యం సేవించి వాహనం నడిపి,ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్
- రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడిపిన,నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇకపై కేసులు నమోదు
- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** నిబంధనలు పాటించనీ వాహదారులపై కేసులు నమోదు చేస్తామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు.గత రెండు రోజులుగా జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ ,ర్యాష్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,ఫౌట్ నెంబర్ ప్లేట్,ట్రిపుల్ రైడింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వివిధ ప్రాంతాల్లో పట్టుబడ్డ 40 మంది వాహనదారులకు సోమవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు గల కౌన్సిలర్ సెంటర్‌లో వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని,యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని,ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని అన్నారు.

**మైనర్ వ్యక్తి వాహనం నడిపి పట్టుబడితే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తాం...:** జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచడం జరిగిందని,వాహన యజమానులు మైనర్‌వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని,వాహనం ఇచ్చినచో వారు తెలిసి తెలియని డ్రైవింగ్‌తో వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,దానితో వారికి,ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగడం వల్ల రెండు కుటుంబాలు నష్టపోతున్నాయని కావున మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని,ఒకవేళ మైనర్‌లకు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనంతో పట్టుబడిన వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

**రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడిపిన, నంబర్‌ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇకపై కేసులు నమోదు..:** నిబంధనలకు విరుద్ధంగా,ఇష్టారీతినా వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్‌తో పాటు తప్పుడు నంబర్‌లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి.కొందరు కావాలనే వాటిని తొలగించడం,నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగొట్టడం చేస్తున్నారు.ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిధిలోని ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించి తమ వాహనాల నెంబర్‌ప్లేట్స్ నిబంధనల ప్రకారం బిగించు కోవాలని,లేని పక్షంలో వాహనాలపై నంబర్ లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా నెంబర్‌ప్లేట్ ఏర్పాటుచేసి వాహనం నడిపితే వాహనదారుడిపై చీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు.ఈ మధ్యకాలంలో నెంబర్‌ప్లేట్‌లేని వాహనాలను ఉపయోగించి చైన్‌స్నాచింగ్,ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిధిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా మద్యం సేవించిన వారితో సోమవారం నుండి మద్యం సేవించి వాహనాలు నడపవమని,ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనం నడుపునప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కౌన్సిలింగ్ వచ్చిన వారిని విడతల వారిగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడుపుతూ,ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తూ రెండోసారి పట్టుబడితే వారికి జైలు శిక్ష తప్పదని అన్నారు.ఈ సందర్భంగా ఓవర్ స్పీడ్/హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం/రాంగ్ సైడ్ డ్రైవింగ్/సెల్ ఫోన్ డ్రైవింగ్/మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగిన ప్రమాదాల గురించి ఆడియో,వీడియో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్రకుమార్, రవీంద్రరెడ్డి, ఆర్ఐ నవీన్ ట్రాఫిక్ ఎస్సై రాంచంద్రం,డిఆర్ఎస్‌బి ఆర్ఎస్ఐ కృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిజిఎం ఫైనాన్స్‌కు సన్మానం




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో డిజిఎం ఫైనాన్స్‌గా విధులు నిర్వహించి, ఆర్జీ 1 ఏరియాకు బదిలీపై వెళ్తున్న ధనలక్ష్మి బాయిని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిఎం ఎ.మనోహర్, అన్ని విభాగాల ముఖ్య అధికారులతో సోమవారం శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, వికెపి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ విజయ్ కుమార్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎన్విరాన్మెంట్ అధికారి రాజారెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, వికెపి గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, స్టోర్స్ ఇఇ వర ప్రసాద్ రావు తదితరులున్నారు.

## 19న కొండగట్టు
## అంజన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గల హుండీల ఆదాయాన్ని ఈనెల 19న బుధవారం లెక్కింపు ఉన్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి టంకశాల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బల్దియా పరిస్థితిపై నిరసన గళం

- రోడ్డెక్కిన కాంగ్రెస్‌పార్టీ
- అభివృద్ధి చేయాలని డిమాండ్
- పన్నులపై ఉన్న శ్రద్ధ పనులపై లేదు
- అభివృద్ధి పనుల కోసం ఆందోళనలు తీవ్రం చేస్తాం
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ హెచ్చరిక



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రధాన రోడ్లు అయిన కనీస స్థాయిలో వెంటనే అభివృద్ధి చేయకుంటే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బల్దియా అధికారులను హెచ్చరించారు. కార్పొరేషన్ ప్రధాన కేంద్రం అయిన గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని రోడుల పరిశీలించిన కాంగ్రెస్ నాయకులుటు విస్మయం చెందారు. అసలు మున్సిపల్ అధికారులు, మేయర్ లాంటి ప్రముఖులు ఈ రోడ్ల పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉన్న కూడా ఏ విధమైన స్పందన లేకపోవడం పట్ల నాయకులు ఆశ్చర్యంగా ఉందని అంటున్నారు. సోమవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మున్సిపల్ కార్పొరేటర్లు, నాయకుల బృందం కలిసి లక్ష్మీనగర్ రోడ్లను పరిశీలించారు. రాష్ట్రంలో ఇంత అధ్వాన్నమైన పరిస్థితిలు ఇక్కడే ఉన్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియయా అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పన్నులపై ఉన్న శ్రద్ధ పనులపై లేదని అన్నారు. అస్తవ్యస్తమైన కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్ రోడ్లు డ్రైనేజీలు వెంటే మరమ్మత్తులు నిర్వహించిన ప్రధాన వీధులను సుందరంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీనగర్‌లోని ప్రధాన రహదారుల గుండా పాదయాత్రగా వెళ్లి, కళ్యాణ్‌నగర్ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రధాన వ్యాపార కూడలి అయినటువంటి కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్ రోడ్లు ఇంతర దారుణమైన పరిస్థితులలో ఉంటే ఎమ్మెల్యే, మేయర్ కమీషనర్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లపై, అధికారులపై ఒత్తిడికి గురి చేస్తూ, గడిచిన ఆరు నెలల నుంచి తాత్సారం చేస్తున్నారని, ఈ రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులకు రోడ్డెదో, కందకమేదో, మ్యాన్ హోల్ ఏదో తెలియక అనేక ప్రమాదాలు జరుగుతున్న పాలక వర్గానికి దున్నపోతు మీద వాన పడుతున్నట్లు ఉందని అన్నారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధ పడే వారు, ఈ రోడ్డు గుండా ఆటోలో కానీ, అంబులెన్స్‌లో కానీ ప్రయాణిస్తూ ఆసుపత్రికి చేరే లోపునే తుదిశ్వాస విడచే ప్రమాదముందని, ప్రెగ్నెన్సీతో ఉన్న మహిళలకైతే మాత్రం డెలివరీ అయ్యే విధంగా ఈ రోడ్లు మారాయని ఎద్దేవ చేశారు. ఇకనైనా వెంటనే పాలక వర్గం స్పందించి ఈ రోడ్లు సుందరంగా మరమ్మత్తుల చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్, కళ్యాణ్ నగర్‌లోని వివిధ వర్తక, వ్యాపార సంఘాలతో మాట్లాడి వారిని భాగస్వామ్యులుగా చేసి, ఒకరోజు పకడ్బందీగా లక్ష్మీనగర్ వ్యాపార దుకాణాలన్నింటిని బంద్ చేసే కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. 42వ డివిజన్ అధ్యక్షులు కీర్తి నాగరాజు, దశరథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి యుగేందర్, నాయకులు చుక్కల శ్రీనివాస్, గడ్డం శేఖర్, దూళికట్ట సతీష్, నజీమోద్దీన్, అడప కిరణ్, నల్లాల జ్యోతి, దాసరి విజయ్, కల్వల రంజిత్, నాగరాజు, మేకల పోషం, ఫజల్, సొల్లు రామస్వామి, జక్కుల రాజేందర్, బొంతల లచ్చన్న, పూసాల శ్రీనివాస్, నల్ల వినోద్, గణేష్, మడిశెట్టి అశోక్, చందు, అడప క్రిష్ణ, మొగిలి తిరుపతి, సీపెల్లి మారుతి తదితరులున్నారు.